www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 3 సంచిక -215 శుక్రవారం 7 నవంబర్ 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

# జూబ్లీహిల్స్‌లో గెలుపే లక్ష్యంగా సాగాలి

## మంత్రులు, పార్టీ నేతలకు సిఎం దిశానిర్దేశం

**చిన్న ఏమరుపాటు కూడా పనికి రాదు**

**ఈ మూడు రోజులు అత్యంత జాగ్రత్తగా ఉండాలి**

**ప్రతి ఓటరును కలిసి మన వాయిస్ వినిపించాలి**

**బిఆర్ఎస్ దుష్ప్రచారాలను గట్టిగా తిప్పికొట్టాలి**

హైదరాబాద్,**నవంబర్6ప్రజావినికిడి:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక విషయంలో చిన్నపాటి నిర్లక్ష్యం కూడా లేకుండా ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలని సీఎం రేవంత్‌రెడ్డి నాయకులకు సూచించారు. ఇక్కడ ఖచ్చితంగా గెలవబోతున్నామని, అందువల్ల మెర్జీ కోసం కృషి చేయాలన్నారు. అలాగే ఓటింగ్ శాతం పెరిగేలా ప్రతి ఒక్కరూ బూత్‌కు వచ్చి ఓటేసేలా చూసుకోవాలన్నారు. జూబ్లీహిల్స్‌లోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమీక్షలో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్, అందుబాటులో ఉన్న మంత్రులు పాల్గొన్నారు. ఇప్పటికే మంత్రులు, సీనియర్ నాయకులు, ఎమ్మెల్యేలు గడప గడపకూ తిరుగుతూ ప్రచారం నిర్వహిస్తున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి కూడా గత నెల 31, ఈ నెల 1, 4, 5 తేదీల్లో నియోజక వర్గంలోని పలు డివిజన్లలో రోడ్ షోలు నిర్వహించడంతోపాటు కార్నర్ సమావేశాలు నిర్వహించారు. పోలింగ్ తేదీ దగ్గర పడుతుండడంతో.. క్షేత్ర స్థాయి పరిస్థితులు, సర్వే నివేదికలు, పార్టీ నిర్వహిస్తున్న ప్రచార కార్యక్రమాలు,మిగతా 2లో...



# వందేమాతరానికి 150 ఏళ్లు

**ఏడాదిపాటు దేశ వ్యాప్తంగా ఉత్సవాలు**

**నేడు ఢిల్లీలో వేడుకలను ప్రారంభించనున్న ప్రధాని**



న్యూఢిల్లీ,**నవంబర్6ప్రజావినికిడి:** జాతీయ గీతం 'వందేమాతరానికి' 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ప్రత్యేక ఉత్సవాలు నిర్వహించనుంది. భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమానికి స్ఫూర్తినిచ్చి ఇప్పటికీ జాతీయ గౌరవాన్ని, ఐక్యతను పెంపొందిస్తున్న వందేమాతర గీతం 150 సంవత్సరాల వేడుకలు నవంబర్ 7 నుంచిమిగతా 2లో...

# బీహార్ తొలివిడతలో 60.13శాతం పోలింగ్

**ప్రశాంతంగా ముగిసిన పోలింగ్**

**డిప్యూటి సిఎం సిన్హా కారుపై దాడి**

పాట్నా,,**నవంబర్6ప్రజావినికిడి:** దేశమంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూసిన బీహార్ ఎన్నికల్లో తొలి విడత పోలింగ్ పూర్తయింది. సాయంత్రం 5 గంటల సమయం వరకు 60.13 శాతం పోలింగ్ నమోదైనట్టు అధికారులు వెల్లడించారు.
మిగతా 2లో...



# జూబ్లీహిల్స్ అభివృద్దిని విస్మరించిన ప్రభుత్వం

**ఇందులో గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాత్రా ఉంది**

**ప్రచారంలో గత హామీలపై స్పష్టత ఇవ్వని కాంగ్రెస్**

**సన్నబియ్యంలో మెజార్టీ వాటా కేంద్రానిదే**

**ముస్లింలు కాంగ్రెస్‌కు ఇజ్జత్ అయితే..మరి హిందువులో**

**మీట్‌ద ప్రెస్ కార్యక్రమంలో కిషన్ రెడ్డి**



హైదరాబాద్,**నవంబర్6ప్రజావినికిడి:** గ్రామస్థాయిలో ఉండే అభివృద్ధి కూడా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో లేదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. ఉప ఎన్నిక అంశంలో ఇంకా సర్వేలలో స్పష్టత లేదని చెప్పారు. సోమాజీగూడలోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన 'మీట్ ది ప్రెస్' కార్యక్రమంలో కిషన్‌రెడ్డి మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో భారత రాష్ట్రసమితికి మూడో స్థానం వచ్చిందన్న ఆయన.. ఓటర్లలో ఏ పార్టీకి ఓటు వేయాలో ఇంకా స్పష్టత లేదని చెప్పారు. కాంగ్రెస్ నిర్వహిస్తున్న ఎన్నికల ప్రచారం లోమిగతా 2లో...

# కాంగ్రెస్ పాపాలపై ప్రజల్లో కోపం!..

**ఓడించడానికి జూబ్లీహిల్స్ ఎన్నికను ఒక అవకాశంగా వారు భావిస్తున్నారు**

**ఓటమి భయంతోనే రేవంత్ కాలికి బలపం కట్టుకొని గల్లీగల్లీలో ప్రచారం**

**కాంగ్రెస్ నేతలు ఎన్టీఆర్ విగ్రహాలను పెడితే ఆయన ఆత్మ క్షోభిస్తుంది**

**ఓ టీవీ చానల్‌తో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

హైదరాబాద్,,**నవంబర్6ప్రజావినికిడి:** వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు, 420 హామీలు అమలుచేస్తామని అధికారంలోకి వచ్చి విస్మరించిన కాంగ్రెస్ సర్కారుపై తెలంగాణ ప్రజలు తీవ్ర కోపంతో ఉన్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు చెప్పారు. జూబ్లీహిల్స్ మిగతా 2లో...



# తెలంగాణ వర్సిటీలో 45మంది ప్రొఫెసర్లకు షాక్

**ఆనాటి నియామకాలు చెల్లవంటూ హైకోర్టు తీర్పు**





హైదరాబాద్,,**నవంబర్6ప్రజావినికిడి:** తెలంగాణ యూనివర్సిటీలో 2012 నాటి నియామకాలు చెల్లవని హైకోర్టు తన తుది తీర్పులో స్పష్టం చేసింది. 2012లో జారీ చేసిన నోటిఫికేషన్‌పై తెలంగాణ హైకోర్టు విచారణ జరిపి.. ఈ తీర్పును వెలువరించింది. ఈ తాజా తీర్పు కారణంగా 45 మంది ప్రొఫెసర్లు.. తమ ఉద్యోగాలను కోల్పోయినట్లు అవుతుంది. అయితే కొత్త నోటిఫికేషన్లు జారీ చేసుకో వచ్చంటూ తెలంగాణ యూనివర్సిటీకి ఈ సందర్భంగా హైకోర్టు స్పష్టం చేసింది. 2012లో 91 పోస్టులకు తెలంగాణ యూనివర్సిటీ నోటిఫికేషన్ విడుదల చేసింది. 2012లో విడుదలైన సదరు నోటిఫికేషన్‌లో చేర్చాల్సిన పోస్టులు చేర్చక పోవడం.. అలాగే చేర్చకూడని పోస్టులు చేర్చారంటూ పలువురు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. నేపథ్యంలో దాఖలపై పిటిషన్లపై తెలంగాణ హైకోర్టు సుదీర్ఘ విచారణ చేపట్టింది. గురువారం తన తుది తీర్పును హైకోర్టు వెలువరించింది. మరోవైపు.. సబ్జెక్టుల రోస్టర్ పాయింట్లు మారిపోయాయని ఈ సందర్భంగా హైకోర్టు దృష్టికి పిటిషనర్లు తీసుకు వెళ్లారు.

# మాజీ క్రికెటర్ల ఆస్తులపై ఇడి సోదాలు

**ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల కేసులో11.12 కోట్ల ఆస్తులు అటాచ్**



# జూబ్లీహిల్స్‌లో ఎవరి ధీమా వారిది



**గెలిచి చేసేదేమీ లేదన్నది ప్రజలకూ తెలుసు**

**గెలవడం కాంగ్రెస్, బిఆర్ఎస్‌లకే అవసరం**

**ఓడినా గెలిచినా బిజెపికి వచ్చే నష్టం లేదు**

హైదరాబాద్,,**నవంబర్6ప్రజావినికిడి:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోసం హోరాహోరీ పోరు సాగుతోంది. అతిరథ మహారథులంతా ప్రచారంలో దిగారు. మిగతా 2లో...

# ఈగిల్ వ్యవస్థతో గంజాయిరహితఏపి

**దాడులతో మారుతున్న పరిస్థితులు**

**డ్రగ్స్, గంజాయిలకు వ్యతిరేకంగా ప్రచారం**

**పట్టుబడ్డ గంజాయి స్మగ్లర్ జగన్ అనుచరుడు**

**వివరాలు వెల్లడించిన హోంమంత్రి అనిత**

అమరావతి,,**నవంబర్6ప్రజావినికిడి:** ఈగల్ వ్యవస్థను స్థాపించాక ఏడాదిన్నరలో రాష్ట్రాన్ని జీరో గంజాయిగా మార్చామని హోంమంత్రి అనిత తెలిపారు. గంజాయి, డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపుతున్నామని అన్నారు. మంగళగిరిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. 'డ్రగ్స్ వద్దు బ్రో' అనే నినాదాన్ని స్కూల్ స్థాయిలోకి తీసుకెళ్తున్నట్లు చెప్పారు.మిగతా 2లో...



ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# వందేమాతరానికి 150 ఏళ్లు

(మొదటి పేజి తరువాయి)

వచ్చే ఏడాది నవంబర్ 7 వరకు ఏడాది పొడవునా దేశవ్యాప్తంగా జరగనున్నాయి. శుక్రవారం ఢిల్లీలోని ఇందిరా గాంధీ ఇండోర్ స్టేడియంలో ప్రారంభోత్సవ వేడుకలు జరగనున్నాయి. భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ముఖ్య అతిథిగా ఈ కార్యక్రమానికి హాజరుకానున్నారు. బంకించంద్ర ఛటర్జీ రచించిన జాతీయ గేయం 'వందేమాతరం' 2025 నాటికి 150 సంవత్సరాలు పూర్తి చేసుకుంటుంది. 1875 నవంబర్ 7వ తేదీన అక్షయ నవమి పర్వదినం సందర్భంగా దీనిని రచించినట్లు చెబుతారు. ఆయన నవల 'ఆనందమఠ్'లో మొదటగా ఈ గేయం వెలుగు చూసింది. ఈ నవల అప్పట్లో 'బంగదర్శన్' అనే సాహిత్య పత్రికలో ధారావాహికగా వెలువడింది. ఆ తర్వాత 1882లో ఒక ప్రత్యేక పుస్తకంగా వచ్చింది. భారత్ భారీ సామాజిక, సాంస్కృతిక, రాజకీయ మార్పులకు లోనవుతున్న కాలమది. జాతీయ గుర్తింపు భావన, వలస పాలనపై ప్రతిఘటన పెరుగుతున్న ఆ కాలంలో వందేమాతరం.. మాతృభూమిని బలం, శ్రేయస్సు, దైవత్వానికి ప్రతీకగా మార్చింది. జాతీయ సమైక్యత, ఆత్మగౌరవాన్ని పెంపొందించింది. తర్వాత కొద్ది కాలంలో ఇది దేశభక్తికి శాశ్వత చిహ్నంగా మారింది. 1950 జనవరి 24న రాజ్యాంగ సభ అధ్యక్షుడు డాక్టర్ రాజేంద్ర ప్రసాద్.. వందేమాతరం స్వాతంత్ర్య పోరాటంలో చారిత్రక పాత్ర పోషించిందని ప్రకటిస్తూ, జాతీయ గీతం జనగణమనతో సమానంగా వందేమాతరానికి గౌరవం ఇచ్చారు.

# బీహార్ తొలివిడతలో 60.13శాతం పోలింగ్

(మొదటి పేజి తరువాయి)

బీహార్ రాష్ట్రంలోని మొత్తం 243 అసెంబ్లీ స్థానాలకు గానూ ఈ రోజు తొలిదశ పోలింగ్‌లో భాగంగా 121 స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. మిగిలిన అసెంబ్లీ స్థానాలకు నవంబర్ 11వ తేదీన ఎన్నికలు జరుగుతాయి. నవంబర్ 14వ తేదీన కౌంటింగ్ ఉంటుంది. మొత్తం 121 నియోజకవర్గాల్లో పోలింగ్ దాదాపు ప్రశాంతంగానే జరిగింది. లఖిసరాయ్ నియోజకవర్గంలో మాత్రం కాస్త ఆందోళన నెలకొంది. బీహార్ డిప్యూటీ సీఎం, లఖిసరాయ్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి విజయ్ కుమార్ సిన్హా కారుపై దాడి జరిగింది. లఖిసరాయ్ నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రాలను విజయ్ కుమార్ సందర్శిస్తున్న సమయంలో ఆయన కారును కొందరు వ్యక్తులు అడ్డుకునే యత్నం చేశారు . విజయ్ కుమార్ వాహనంపై చెప్పులు, పేడ విసరడంతో పాటు, ముర్దాబాద్ అంటూ నినాదాలు చేశారు. విజయ్ కుమార్ సిన్హా వాహనం ముందుకు వెళ్లకుండా అడ్డుకున్నారు.బీహార్ అసెంబ్లీ ఎన్నికల తొలి దశ పోలింగ్ హింసాత్మకంగా మారింది. గురువారం ఉదయం 7 గంటలకు తొలి దశ పోలింగ్ ప్రారంభమైంది. పోలింగ్ సమయంలో బీహార్ డిప్యూటీ సీఎం, లఖిసరాయ్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి విజయ్ కుమార్ సిన్హా కారుపై దాడి జరిగింది. లఖిసరాయ్ నియోజకవర్గంలో ఈ ఘటన చోటుచేసుకుంది. తన కాన్వాయ్‌పై ఆర్జేడీ కార్యకర్తలు దాడి చేశారని, ఆ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో మళ్లీ ఆటవిక పాలన తప్పదని విజయ్ కుమార్ సిన్హా హెచ్చరించారు. లఖిసరాయ్ నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రాలను విజయ్ కుమార్ సందర్శిస్తున్న సమయంలో ఆయన కారును కొందరు వ్యక్తులు అడ్డుకునే యత్నం చేశారు. విజయ్ కుమార్ వాహనంపై చెప్పులు, పేడ విసరడంతో పాటు, ముర్దాబాద్ అంటూ నినాదాలు చేశారు. విజయ్ కుమార్ సిన్హా వాహనం ముందుకు వెళ్లకుండా అడ్డుకున్నారు. ఇందుకు సంబంధించి వీడియో వైరల్‌గా మారింది. తన నియోజకవర్గంలో ఓ పోలింగ్ బూత్‌ను స్వాధీనం చేసుకునేందుకు ఆర్జేడీ కార్యకర్తలు ప్రయత్నించారని, దీనిపై ఫిర్యాదు చేసినప్పటికీ స్థానిక యంత్రాంగం చర్యలు తీసుకోలేదని విజయ్ కుమార్ ఆవేదన వ్యక్తం

పోలీసులు, భద్రతా సిబ్బంది వెంటనే స్పందించి జనసమూహాన్ని వెనక్కి నెట్టి, విజయ్ కుమార్ సిన్హా కాన్వాయ్‌ను సురక్షితంగా అక్కడి నుంచి పంపించారు. ఈ ఘటనపై ఎలక్షన్ కమిషన్ స్పందించింది. ఈ ఘటనపై వెంటనే చర్యలు తీసుకోవాలని బీహార్ రాష్ట్ర డీజీపీని భారత ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ఆదేశించినట్టు ఈసీ తెలిపింది.

# మాజీ క్రికెటర్ల ఆస్తులపై ఇడి సోదాలు

## ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల కేసులో11.12 కోట్ల ఆస్తులు అటాచ్




న్యూఢిల్లీ,,**నవంబర్6ప్రజావినికిడి:** :టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్లు సురేశ్ రైనా, శిఖర్ ధావన్ ఆస్తులపై ఎన్ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దాడులు చేపట్టింది. వీరిద్దరూ అక్రమంగా 1లీబెట్ అనే ఆన్‌లైన్ బెట్టింగ్ ప్లాట్‌ఫామ్ ను ఆమోదించారనే ఆరోపణల నేపథ్యంలో.. సంబంధిత మనీలాండరింగ్ దర్యాప్తులో భాగంగా జరిపిన సోదాల్లో రూ.11.14కోట్ల విలువైన ఆస్తులను ఈడీ తాత్కాలికంగా జప్తుచేసింది. ఈడీ జప్తు చేసిన ఆస్తుల్లో భారత మాజీ ఓపెనర్ శిఖర్ ధావన్ కు సంబంధించి రూ.4.5 కోట్ల విలువైన స్థిరాస్థులు ఉండగా, మాజీ స్టార్ బ్యాట్స్‌మెన్ సురేశ్ రైనాకు చెందిన రూ.6.64 కోట్ల విలువైన మ్యూచ్‌వల్ ఫండ్స్ పెట్టుబడులు ఉన్నట్టు సమాచారం. వీరిరువురూ 1లీబెట్, దాని అనుబంధ బ్రాండ్‌లతో ప్రత్యక్షంగా/పరోక్షంగా సంబంధమున్న విదేశీ సంస్థలతో ఉద్దేశపూర్వకంగా ఎండార్స్‌మెంట్ ఒప్పందం కుదుర్చుకున్నట్టు సంబంధిత అధికారులు ఆరోపించారు. ఈ ప్రమోషనల్ ఒప్పందాలే భారతీయ వినియోగదారులలో అక్రమ బెట్టింగ్ ప్లాట్‌ఫామ్ విస్తరణకు సాయపడి ఉండొచ్చని, ఫలితంగానే ఈడీ అధికారులు దర్యాప్తు చేపట్టినట్టు తెలుస్తోంది. అయితే.. ఈ ఘటనపై ఇప్పటివరకూ రైనా, ధావన్‌లెవరూ స్పందించలేదు.రైనా, ధావన్‌లతో పాటు మాజీ క్రికెటర్లు యువరాజ్ సింగ్, రాబిన్ ఉతప్ప, నటులు సోనూసూద్, ఊర్వశి రౌతేలా, తృణమూల్ కాంగ్రెస్ మాజీ ఎంపీ మిమి చక్రవర్తి , బెంగాలీ నటుడు అంకుష్ హజ్రా వంటి పలువురు ప్రముఖులనూ ఈడీ ప్రశ్నించింది. బెట్టింగ్ ఎ÷-లాట్‌ఫామ్ దాని అనుబంధ సంస్థలతో వీరికి సంబంధమున్నట్టు వస్తున్న వార్తల నేపథ్యంలో వీరిని విచారించినట్టు తెలుస్తోంది. ఇక్కడి చట్టాల ఉల్లంఘనలకు పాల్పడుతోందన్న ఆరోపణల నేపథ్యంలో ఈడీ దర్యాప్తులు చేపట్టింది. భారతదేశంలో బెట్టింగ్ వంటి వాటిపై నిషేధం ఉన్నప్పటికీ ఈ ప్లాట్‌ఫామ్ మాత్రం ఆన్‌లైన్ ప్రమోషన్లు, ప్రముఖుల ఆమోదంతో యువతను ఆకర్షిస్తోందని సమాచారం.

# కాంగ్రెస్ పాపాలపై ప్రజల్లో కోపం!.. కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

ఉప ఎన్నికలను తమకు వచ్చిన గొప్ప అవకాశంగా ప్రజలు భావిస్తున్నారని తెలిపారు. అందుకే ఓటమి భయంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, 14 మంది మం త్రులు కాలికి బలపం కట్టుకొని గల్లీగల్లీ తిరుగుతున్నారని విమర్శించారు. ఒక ఉప ఎన్నిక కోసం కుల సంఘాలతో మీటింగ్‌లు పెట్టిన ఏకైక ముఖ్యమంత్రి అని దుయ్యబట్టారు. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి ఎంత దారుణంగా ఉందో చెప్పడానికి ఇదే నిదర్శనమని అన్నారు. హైదరాబాద్‌లో గురువారం ఓ టీవీ చానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో కేటీఆర్ పలు విషయాలను వెల్లడించారు. కేసీఆర్‌ను మిస్ అవుతు న్నామన్న భావన ప్రజల్లో కనిపిస్తున్నదని, రెండేండ్ల అనంతరం వచ్చిన ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ధిచెప్పాలని చూస్తున్నారని తెలిపారు. మూడోసారి 2023 ఎన్నికల్లో గెలిచిన గోపీనాథ్‌కు 16 వేల మెజార్టీ వచ్చిందని, నవంబర్ 14న ఆ మెజార్టీ దాటిపోతుందని ధీమా వ్యక్తంచేశారు.

# ఈగిల్ వ్యవస్థతో గంజాయిరహితఎపి

(మొదటి పేజి తరువాయి)

గతంలో గంజాయికి బానిసగా మారిన పిల్లలను చూసి తల్లిదండ్రులు తల్లడిల్లిపోయారన్నారు. యువత భవిష్యత్తుకు భరోసా కల్పించాలనే ఈగల్ వ్యవస్థను తీసుకొచ్చినట్లు వివరించారు. డ్రగ్స్ వల్ల వచ్చే అనర్థాలు, కేసుల్లో ఇరుక్కుంటే వచ్చే నష్టాలేంటో అవగాహన కల్పిస్తున్నాం. యువత భవిష్యత్తుపై మాట్లాడే హక్కు జగన్‌కు లేదు. డ్రగ్స్ దందా చేసిన వాళ్లకు ఆయన ఒత్తాసు పలుకుతున్నారా? మాదకద్రవ కేసులో అడ్డంగా దొరికిన కొండారెడ్డి నేతృత్వంలో జగన్ శిక్షణ కార్యక్రమాలా? అతడిని పార్టీ నుంచి సస్పెండ్ చేయకుండా విద్యార్థులతో సమావేశాలా అని ప్రశ్నించారు. 2019-24 మధ్య దేశంలో గంజాయి ఎక్కడ దొరికినా దాని మూలాలు ఏపీలో ఉన్నాయని చెప్పుకొనే పరిస్థితి. అన్నపూర్ణ ఆంధ్రప్రదేశ్‌గా ఉన్న రాష్ట్రాన్ని గంజాయి ఆంధ్రప్రదేశ్‌గా మార్చిన ఘనత జగన్‌దని మండిపడ్డారు. స్కూల్ పిల్లల బ్యాగ్‌ల్లోకి కూడా దాన్ని చేర్చిన ఘనత ఆయనది. డ్రగ్స్, గంజాయిపై వైకాపా హయాంలో ఒక్క సమీక్ష అయినా చేశారా? కానీ సీఎం చంద్రబాబు దీని నిర్మూలనకు ఆరుగురు మంత్రులతో ఒక సబ్ కమిటీని ఏర్పాటు చేశారు అని అనిత తెలిపారు. వైసీపీ యువజన విభాగం అధ్యక్షుడు కొండా రెడ్డి.. ఇటీవల డ్రగ్స్ వాడుతూ ఈగల్ టీంకు పట్టుబడ్డారు. ఈ క్రమంలో వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, కొండారెడ్డి కలిసి ఉన్న ఫోటోలను హోంమంత్రి వంగలపూడి అనిత గురువారం మీడియాకు విడుదల చేశారు. ఈ క్రమంలో వైసీపీ నేతలపై హోంమంత్రి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. వైసీపీ నేతలు డ్రగ్స్ వ్యాపారం చేస్తున్నారంటూ మండిపడ్డారు. డ్రగ్స్, గంజాయి ఏపీలో లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. డ్రగ్స్ వద్దు బ్రో అని కూటమి ప్రభుత్వం అంటుంటే... వైసీపీ నేతలు డ్రగ్స్ కావాలి బ్రో అంటున్నారంటూ కామెంట్స్ చేశారు.ఈగల్ వ్యవస్థను ప్రారంభించాక యువత డ్రగ్స్ వాడకం తగ్గించిందన్నారు. విశాఖ వైసీపీ యువజన విభాగం అధ్యక్షుడు కొండారెడ్డి డ్రగ్స్ వాడుతూ ఈగల్ టీంకు దొరికిపోయారని తెలిపారు. కొండారెడ్డి యువతకు డ్రగ్స్ ఇచ్చి పాడు చేస్తుంటే జగన్ ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. కొండారెడ్డిని పార్టీ నుంచి జగన్ ఎందుకు సస్పెండ్ చేయలేదని నిలదీశారు. డ్రగ్స్ వాడే వాళ్లకి పార్టీలతో సంబంధం లేదన్నారు. యూనివర్సిటీ విద్యార్థులకు కొండారెడ్డి డ్రగ్స్ ఇస్తున్నాడని తెలిపారు. తప్పు చేస్తే ఏ పార్టీ వ్యక్తి అయినా చర్యలు తీసుకుంటామని హోంమంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు.

# జూబ్లీహిల్స్‌లో ఎవరి ధీమా వారిది

(మొదటి పేజి తరువాయి)

కాంగ్రెస్ తరఫున సిఎం రేవంత్, మంత్రులు గల్లీగల్లీ ప్రచారం చేస్తున్నారు. కార్నర్ మీటింగ్‌ల్తో సవాళ్లు విసురుతున్నారు. బిఆర్ఎస్ తరఫున కెటిఆర్ ముందు వరసలో ఉన్నారు. అనేకమంది బిఆర్ఎస్ నేతలు ఉన్నా ఆయనే ముందుండి నడుపుతున్నారు. ఇక బిజెపి నుంచి ఇద్దరు కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఎంపిలు తదితరులు ప్రచారంలో పాల్గొంటున్నారు. ఎవరికి వారు విమర్శలు, ప్రతి విమర్శలతో ఈ ఉప ఎన్నిక వేడెక్కింది. గెలిస్తే కాంగ్రెస్‌కు పరువు ఉంటుంది. తమ పథకాలకు ప్రజలు ఆమోదిస్తున్నారని, పాలనను మెచ్చుకుంటున్నారని చెప్పుకోవచ్చు. బిఆర్ఎస్ గెలిస్తే ప్రభుత్వంపై దుమ్మెత్తి పోసే అవకాశం మరింత పెరుగుతుంది. ఎంతమంది వచ్చినా ప్రజలు తమ వెన్నంటే ఉన్నారని చెప్పుకోవచ్చు. ఇక బిజెపి గెలిస్తే నరేంద్రమోడీ ఛరిష్మా అని ప్రచారం చేసుకుంటారు. కాంగ్రెస్, బిఆర్ఎస్‌లపై ప్రజల్లో వ్యతిరేకత ఉందని అంటారు. ఎన్నికల తరవాత ఇవే ప్రకటనలు కొంచెం అటుఇటుగా ఉంటాయి. పదేండ్ల కేసీఆర్ పాలనలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని ఓటరు మహాశయుడు మరిచిపోలేదు. రెండేండ్ల కాంగ్రెస్ పాలనలో జరిగిన దురాగాతాలను కూడా గమనిస్తూనే ఉన్నాడు. ఇక, సమయం వచ్చింది. రేవంత్ బుల్డోజర్ పాలనకు తమ సిరా చుక్కతో బుద్ధి చెప్పాలని

జూబ్లీహిల్స్ ఓటర్లను బిఆర్ఎస్ కోరుతోంది. మరో నాలుగు రోజుల్లో జరుగనున్న ఉప ఎన్నికలో హస్తం పార్టీ 30వేల ఓట్ల మెజార్టీతో గెలుస్తుందని సిఎం రేవంత్ ప్రచారం చేసుకుంటున్నారు. బీఆర్ఎస్ పార్టీకి కంచుకోటలా పిలిచే జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ హ్యాట్రిక్ విజయాలు సాధించారు. దురదృష్టవశాత్తు ఆయన అనారోగ్యంతో మరణించడంతో ఇక్కడ ఉప ఎన్నిక అనివార్యమైంది. దీంతో హైదరాబాద్‌లోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఆసక్తి రేకెత్తిస్తున్నది. ఇక మైనార్టీలు ఎక్కువగా ఉన్న జూబ్లీహిల్స్‌లో ఆ వర్గం ఓటర్లను ఆకట్టుకోవడానికి అజారుద్దీన్‌కుఅ త్యవసరంగా మంత్రి పదవి కట్టబెట్టారు. దీంతో వారి మద్దతు కొంత కాంగ్రెస్ సాధించిందనే చెప్పాలి. ఎంఐఎం కూడా కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వడం కలసివచ్చే అంశం. ఓటర్లు ప్రభుత్వ పాలనకు వ్యతిరేకంగా ఓటేసే అవకాశాలు ఉన్నాయని బిజెపి, బిఆర్ఎస్ ఆశగా ఉన్నాయి. ఇదే సందర్భంలో బిఆర్ఎస్ సొంత సర్వేలతో హడలెత్తించే ప్రయత్నంలో ఉంది. ప్రతి సర్వేలోనూ కారు దూసుకుపోయినట్టు ఉందని చెబుతోంది. . జూబ్లీహిల్స్ ఓటర్లలో 48 శాతం మంది కేసీఆర్ పార్టీకి మద్దతు ప్రకటించగా.. కాంగ్రెస్‌కు 42శాతం, బీజేపీకి 9శాతం మంది ఓటేస్తారని ముందే చెప్పుకుంటున్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురనున్నట్టు సర్వే తేల్చిందని ప్రచారం చేసుకుంటున్నారు. రేవంత్ పాలనలో పరిపాలన, సంక్షేమం, అభివృద్ధి బాగుందా?, కేసీఆర్ పాలనలో పరిపాలన, సంక్షేమం, అభివృద్ధి బాగుందా? అనే ప్రశ్న ఇప్పుడు ఇక్కడ ఉత్పన్నం కానేకాదు. ఎందుకంటే ఇక్కడ ప్రభుత్వ అజమాయి షీయే ఉంటుంది. అధికారంలో ఉన్న పార్టీకి మాత్రమే ఉప ఎన్నికల్లో అనుకూలత ఉంటుంది. కాబట్టి కొంత అటుఇటుగా మాత్రమే మెజార్టీ ఉన్నా గెలుపు అవకాశాలు ఎక్కువగా అధికార పార్టీకి ఉంటుంది.

# జూబ్లీహిల్స్ అభివృద్ధిని విస్మరించిన ప్రభుత్వం

(మొదటి పేజి తరువాయి)

6 గ్యారంటీలను గానీ, 400 పైచిలుకు హామీల గురించి గానీ ఎక్కడా ప్రస్తావించడం లేదని, వ్యక్తిగత విమర్శలు చేయడంపైనే దృష్టి పెడుతోందని దుయ్యబట్టారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో అనేక సమస్యలున్నాయని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. గ్రామస్థాయిలో ఉండే అభివృద్ధి కూడా జూబ్లీహిల్స్‌లో లేదని ఆయన వ్యాఖ్యానించారు. ఏ పార్టీకి ఓటు వేయాలనే దానిపై ఓటర్లు ఇంకా నిర్ణయానికి రాలేదని.. అందుకే సర్వేల్లో కూడా స్పష్టత లేదని కిషన్ రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ వెనుకబాటుకు గతంలో పాలించిన బిఆర్ఎస్ కూడా బాధ్యత వహించాలని కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ నెరవేర్చలేదని, గ్యారెంటీలపై కాంగ్రెస్ స్పష్టత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న సన్నబియ్యంలో మెజార్టీ వాటా కేంద్రానిదేనని కిషన్‌రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. దీనికి సంబంధించి ఒక పోస్ట్ ను కూడా కిషన్ రెడ్డి తన సోషల్ మీడియా అకౌంట్లో పెట్టారు. 'ముస్లింలు కాంగ్రెస్ పార్టీకి 'ఇజ్జత్' అంటావు, మరి హిందువులు ఇజ్జత్ కాదా మిస్టర్ రేవంత్ రెడ్డి? మీ కాంగ్రెస్ ప్రభుత్వంలో హిందువులకు గౌరవం లేదా? ఎర్రగడ్డలో ఖబరస్థాన్ కోసం స్థలం ఇచ్చేందుకు మనసొచ్చింది కానీ, బంజారాహిల్స్‌లో పెద్దమ్మ తల్లి గుడికి 50 గజాలు స్థలం ఇవ్వడం ఎందుకు కుదరలేదు. హిందువులపై దాడులు జరుగుతున్నా పట్టించుకోవు. ఎన్నాళ్లు మజ్లిస్‌ను భుజాన ఎక్కించుకోని తిరుగుతావో తిరుగు. ప్రజలే నీకు గట్టి బుద్ధి చెబుతారని అంటూ కిషన్ రెడ్డి విమర్శలు గుప్పించారు. ఓటు వేయక పోతే సన్న బియ్యం, ఫ్రీ బస్ ఆగిపోతుంది అని సీఎం అన్నారు.. సన్నబియ్యం లో కేంద్ర ప్రభుత్వానిదే సింహభాగం.. ఏ విధంగా సీఎం ఆపుతారో చెప్పాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. సకల సమస్యలకు పరిష్కారం ఫ్రీ బస్సు అనే విధంగా కాంగ్రెస్ వ్యవహరిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు వచ్చిన నిధులను, వచ్చిన సంస్థల వివరాలు కిషన్‌రెడ్డి వివరించారు. వచ్చే ఏడాది మొదటి త్రైమాసికంలో బీబీనగర్ ఎయిమ్స్ భవనాలు ప్రధానమంత్రి చేతుల మీదుగా ప్రారంభమవుతాయని వెల్లడించారు. 2 వందల బస్తీ దవాఖానలు కేంద్రం సహకారంతో నడుస్తున్నాయి. కేసీఆర్ పేరు మార్చారని అన్నారు. కేంద్ర ప్రభుత్వానికి సంబంధించి 101 అభివృద్ధి కార్యక్రమాలు హైద్రాబాద్ పరిధిలో జరుగుతున్నాయన్నారు. రేవంత్ రెడ్డి స్థాయికు దిగజారి నేను అడ్డుకుంటున్నాను అని మాట్లాడుతున్నారు. మెట్రో గురుంచి కూడా మాట్లాడుతున్నారు.. ఎల్ అండ్ టి మేము చేయలేము అంటుంది? ఆ సంస్థతో ఒప్పందం కుదుర్చుకోవాలి? కొత్త డిపిఆర్ కేంద్రానికి ఇవ్వాల్సి ఉందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. 'తెలంగాణ బిడ్డగా నా నియోజక వర్గం అభివృద్ధి కోరుకుంటా.. బాధ్యత రహితంగా మాట్లాడుతున్నారు రేవంత్ రెడ్డి.. తెలంగాణ కోసం మా కేంద్ర నాయకత్వాన్ని ఒప్పించాను.. వివిధ అంశాల పై కేసీఆర్‌కు 40 లెటర్లు రాశాను.. స్పందించలేదు.. అలాంటి వాళ్లు కూడా విమర్శలు చేస్తున్నారని కిషన్ రెడ్డి అన్నారు.. హైద్రాబాద్ లో డిఫెన్స్ మీద లక్ష 40 వేల కోట్లు ఖర్చు పెట్టింది కేంద్రం.. అని వెల్లడించారు. పత్తి రైతులు ఆందోళన చెందొద్దు? మార్చి వరకు పత్తి కొంటాం.. కాంగ్రెస్ పార్టీ వి కూడా చాలా సార్లు డిపాజిట్ రాలేదు.. జూబ్లీహిల్స్ నాకు తెలుసు? అక్కడి ప్రజలు ఓటు వేసేది.. కౌంటింగ్ రోజు తెలుస్తుంది ఎవరికి ఎన్ని ఓట్లు వస్తాయి.. రేవంత్ రెడ్డి మాటలను సిరియస్ గా తీసుకోవాల్సిన అవసరం లేదు.. ఆయన మాట్లాడుతూ పోతుంటారు మనం వింటూ పోవాలి.. కాళేశ్వరం మొత్తం ప్రాజెక్ట్ మీద సిబిఐ దర్యాప్తు జరపాలి అని మేము అడుగుతున్నాం.. హై కోర్టులో కేసు నడుస్తుంది.. నేను కూడా ఢిల్లితో మాట్లాడతా.. ఢిల్లి స్థాయిలో ఒప్పందం కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు జరిగింది. రేవంత్‌ను సీఎంగా కొనసాగించాలని రాహుల్‌కు ఇష్టం లేదని కేటీఆర్ అంటున్నారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు.

-----------

# జూబ్లీహిల్స్‌లో గెలుపే లక్ష్యంగా సాగాలి

(మొదటి పేజి తరువాయి)

ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాలు, వ్యూహ, ప్రతి వ్యూహాలు తదితర అంశాలపై సమీక్ష చేసినట్లు తెలుస్తోంది. మొత్తం మంత్రులందరికి బాధ్యతలు అప్పగించిన సీఎం రేవంత్ రెడ్డి....ఇంటింటికి తిరిగి ప్రచారం చేయాలని, ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయాలని దిశానిర్దేశంచేసినట్లు తెలుస్తోంది.

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గెలువబోతున్నామని సీఎం రేవంత్ రెడ్డి మంత్రులకు సూచించారు. మంత్రులు, పార్టీ నాయకులు అందరూ మూడు రోజుల పాటు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బీఆర్ఎస్ చేస్తున్న ఫేక్ ప్రచారాన్ని తిప్పి కొట్టాలని సూచించారు. సోషల్ మీడియా వేదికగా బీఆర్ఎస్ చేస్తున్న ప్రచారానికి గట్టిగా కౌంటర్ ఇవ్వాలని సూచించారు. మంత్రులు ఈ విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. రోజుకో సర్వేను వదులుతూ ప్రజలను, ఓటర్లను బీఆర్ఎస్ సోషల్ మీడియా గందరగోళానికి గురి చేసేందుకు ప్రయత్నిస్తోందని, ఫీల్డ్ లో కాంగ్రెస్ కు బలం ఉందని, నవీన్ యాదవ్ మంచి మెజార్టీతో విజయం సాధిస్తారని గ్రౌండ్ రిపోర్టులు



చెబుతున్నాయని అన్నారు. ప్రచారానికి ఇంకా మూడు రోజులే మిగిలి ఉందని, ప్రతి గంటనూ సద్వినియోగం చేసుకోవాలని ప్రతి ఓటరుకు మన వాయిస్ చేరాలని అన్నారు. మనం చేస్తున్న అభివృద్ధిని ప్రజలకు చేర్చే బాధ్యతను మంత్రులు, పార్టీ నాయకులు తీసుకోవాలని సూచించారు. రాబోయే మూడు రోజుల్లో పోల్ మేనేజ్మెంట్ పై ప్రధానంగా దృష్టి సారించాలని సూచించారు. ఇప్పటి వరకు సాగిన ప్రచారంపై రివ్యూ చేశారు. ఈ సెగ్మెంట్ లో పోలింగ్ పర్సంటేజీ పెంచడంపై ప్రధానంగా దృష్టి సారించాలని సీఎం ఈ రివ్యూలో సూచించినట్టు సమాచారం. ఇక్కడ మొత్తం 4,01,365 మంది ఓటర్లున్నారు. ఇందులో పురుషులు 2,08,561మంది, మహిళలు 1,92,779 మంది, ఇతరులు 25 మంది ఉన్నారు. వీళ్లంతా 139 పోలింగ్ కేంద్రాల్లోని 407 పోలింగ్ బూత్ లలో ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. నియోజకవర్గం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటి వరకు ఇక్కడ చాలా తక్కువగా పోలింగ్ శాతం నమోదవుతోంది.ఇక్కడ 2009 లో 52.76శాతం , 2014లో 50.18, 2018లో

45.59 2023లో 47.49 శాతం పోలింగ్ నమోదవుతోంది. దానిని పెంచడం, ప్రతి ఓటరు పోలింగ్ కేంద్రం వరకూ వచ్చేలా చర్యలు తీసుకోవడంపై ప్రధానంగా దృష్టి సారించాలని సీఎం చెప్పినట్టు సమాచారం. దీంతో పాటు బస్తీల వారీగా పరిస్థితిని కూడా సీఎం సమీక్షించినట్టు తెలుస్తోంది.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
శుక్రవారం 7 నవంబర్ 2025

# ఆకలి బాధలు తీరాలంటే సోషలిస్టులకు రాజ్యాధికారం దక్కాలి

**డా.అజయ్ కుమార్ యాదవ్**



**ప్రజావినికిడి, (హైదరాబాద్ ):** ప్రపంచ ప్రజలందరికీ ఆకలి బాధలు తీరాలంటే సోషలిస్టులకు రాజ్యాధికారం దక్కాలని ప్రపంచ సోషలిస్ట్ మేధావుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ అన్నారు.ప్రపంచంలో మొట్టమొదటి సోషలిస్టు విప్లవం రష్యా దేశంలో ఏర్పడి నేటికి (7-నవంబర్ -1917)108 సంవత్సరాలు అవుతుందన్నారు. రష్యా దేశంలో ప్రజలందరూ సోషలిస్టు వ్యవస్థలో తినడానికి తిండి,ఉండడానికి ఇల్లు చేయడానికి పని కల్పించబడిందన్నారు.రష్యా దేశంలో ప్రజలందరికీ ఉచిత విద్య ,వైద్యం, న్యాయం దక్కిందన్నారు.ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడి దారి దోపిడి వ్యవస్థ వలన 73 సంవత్సరాల తర్వాత రష్యా దేశంలో సోషలిస్ట్ వ్యవస్థ కుప్పకూలింది. ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడిదారీ వ్యవస్థకు ప్రత్యామ్నాయం లేదన్న ప్రచారం పెద్ద ఎత్తున జరుగుతుందన్నారు. 35 సంవత్సరాల అనంతరం పరిశీలిస్తే నేడు పెట్టుబడిదారీ వ్యవస్థ ప్రపంచంలో తీవ్ర సంక్షోభంలో కురుకుపోయిందనారు.ప్రజా సమస్యలను పరిష్కరించలేని పెట్టుబడి దారి విధానానికి వ్యతిరేకంగా ఆయా దేశాల్లోని (శ్రీలంక,బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్,నేపాల్ ఇంకా చాలా దేశాలలో )యువత పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తున్నారన్నారు. చాలా దేశాలలో ప్రపంచీకరణ,సరళీకరణ ప్రైవేటీకరణ విధానాలను వ్యతిరేకించే ప్రభుత్వాలు అధికారంలోకి వస్తున్నాయన్నారు. భారతదేశంలోనూ నిరుద్యోగం పేదరికం, కార్పొరేట్ విద్య ,వైద్యం ప్రభుత్వ సంస్థలు ప్రైవేటు శక్తులకు అప్పగించడం సమాజంలో అసమానతలు పెరిగిపోవడం, మహిళలపై అఘాయిత్యాలు,కుల వివక్ష,అవినీతి, వ్యవసాయ సంక్షోభం తదితర అనేక సమస్యలు తీవ్రమవుతున్నాయన్నారు.ఈ దేశ నిర్మాణంలో కీలక భాగస్వామ్యం గా ఉన్న అత్యధికం జనాభా కలిగిన బీసీ సమాజం తీవ్రంగా అన్ని రంగాల్లో నష్టపోతు వస్తుందన్నారు. అక్టోబర్ రష్యా విప్లవం 108వ వార్షికోత్సవం లో ఈ సందర్భంగా 7-నవంబర్-2025న దేశవ్యాప్తంగా గ్రామాలలో బడుగు బలహీన వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని పండుగలాగా జరుపుకోవాలని డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ దేశ ప్రజలకు పిలుపునిచ్చారు. భారతదేశంలో సోషలిస్టు రాజ్యం ఏర్పడితేనే ప్రజలందరూ సమానంగా జీవించగలరనీ,ఆ దిశగా దేశ ప్రజలు యువత స్వచ్ఛందంగా ఉద్యమించాలని సూచిస్తూ దేశ ప్రజలందరికీ సోషలిస్ట్ విప్లవ అభినందనలు తెలిపారు.

# బాబిలోన్ 2.0 ఆవిష్కరణ



**ప్రజావినికిడి, (హైదరాబాద్):** గచ్చిబౌలిలోని ఫెయిర్ఫీల్డ్ బై మారియట్ లో ఏర్పాటైన బాబిలోన్ బ్రూవరీ,క్లబ్ 2.0తో హైదరాబాద్ నైట్లైఫ్కు కొత్త రూపం వచ్చింది. సువిశాలంగా లక్ష చదరపు అడుగుల విస్తీర్ణంలో రూపుదిద్దుకున్న ఈ డెస్టినేషన్ కేవలం క్లబ్, బార్,రెస్టారెంట్ మాత్రమే కాదు అనుభూతుల ప్రపంచం.రూప శిల్పం, ఆర్కిటెక్చర్తో కొత్త అనుభవం పూర్తిగా పునర్నిర్మించిన బాబిలోన్ వారసత్వాన్ని మరింత భవ్యంగా చూపించే ఈ అవతారం,భారీ రాతి ఆమ్లు,జలపాతాల్లా ప్రవహించే వాటర్ ఫీచర్లు,అద్భుతమైన డోమ్లు,శిల్పాకార గోడలు,డ్రమెటిక్ లైటింగ్తో ప్రతి మూలను ఆశ్చర్యపరచేలా తీర్చిదిద్దింది.పగటివేళ రుచులు,బ్రూస్తో ఆనందం పగటి వేళల్లో ఇక్కడి విశాల హాళ్లలో సహజ కాంతి ప్రవాహంతో క్రాఫ్ట్ బీర్లను రుచించే అవకాశం ఉంది.సిట్రస్ ఫ్లేవర్ ఐపీఏలు,రిచ్ స్టౌట్లు,సీజనల్ బ్రూస్తో పాటు మధ్యధరా స్టైల్ స్నాక్స్,వుడ్-ఫైర్డ్ గ్రిల్స్, హ్యాండ్ స్ట్రెచ్ పిజ్జాలు, ఆధునిక భారతీయ వంటకాలు ప్రత్యేక ఆకర్షణ నిలుస్తాయని పేర్కొంది.

## జూబ్లీహిల్స్ ఉపఎన్నికల సంస్థగత సమీక్షా సమావేశంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక సందర్భంగా ఈ నెల 11వ తేదీన జరిగే పోలింగ్ కు సంబందించిన పోల్ చీటీలు,ఎలక్షన్ రోజు చేపట్టవలసిన పనుల గురించి వెంగల్ రావు నగర్ లో 76,77,78, 79,91 పోలింగ్ బూత్ లలో సంస్థగత సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది ఈయొక్క కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి హాజరు కావడం జరిగింది.ఎన్నికల రోజు పోలింగ్ బూత్ లలో కూర్చునే ఏజెంట్ లకు కొన్ని ముఖ్యమైన సూచనలు చేయడం జరిగింది.పోలింగ్ ముగిసేంత వరకు పోలింగ్ బూత్ లను ఏజెంట్ లు ఎవరు కూడ విడిచి వెళ్ళవద్దు అని అన్నారు.ఈ కార్యక్రమలో వెంగల్ రావు నగర్ నుండి పెద్ద ఎత్తున బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటమా.?

### ఇకనుండి కాంగ్రెస్ రాజకీయ పతనం మొదలైంది

### ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
పట్టణంలోని ప్రధాన చౌరస్తాలో విద్యార్థులు ప్రభుత్వ నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా తీవ్ర ఆందోళనకు దిగారు. ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు, స్కాలర్షిప్ నిధులను వెంటనే విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ నేతలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్ మాట్లాడుతూ, ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతోంది. ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు 10,500 కోట్ల రూపాయలకు చేరుకున్నా, ప్రభుత్వం మాత్రం మౌనంగా ఉంది.ఇది విద్యార్థుల భవిష్యత్తుపై పరోక్ష దాడి అని తీవ్రంగా విమర్శించారు.ఆయన పేర్కొన్నదేమనగా,గత మూడు రోజులుగా అనేక డిగ్రీ కళాశాలలు మూతపడినా ప్రభుత్వం కనీసం స్పందించలేదని చెప్పారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యా రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసిందని ఆకాష్ నాయక్ మండిపడ్డారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలపై ఎక్కువ ఆసక్తి చూపుతున్న ప్రభుత్వం,విద్యార్థుల సమస్యల పట్ల మాత్రం అసమర్థత ప్రదర్శిస్తోందని విమర్శించారు.ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తు పట్ల నిర్లక్ష్య వైఖరి అవలంబించడం,రాష్ట్ర యువతను నిరాశలోకి నెట్టే దిశగా ఉంది. వెంటనే విద్యా వ్యవస్థను పునరుద్ధరించేందుకు చర్యలు ప్రారంభించాలి. లేకపోతే రానున్న రోజుల్లో విద్యార్థి సమాజం తగిన గుణపాఠం చెబుతుంది అని ఆకాష్ నాయక్ హెచ్చరించారు.ఈ ఆందోళనలో పాల్గొన్న నాయకుల్లో ఏఐఎస్ఎఫ్ నాయకులు నరేష్ రాథోడ్,అనిల్ నాయక్,పవన్ నాయక్,మనోజ్,గణేష్, మాణిక్యం,మహేష్ తదితరులు ఉన్నారు.ద

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో దీపక్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించండి: జంపాల రాజు



**ప్రజావినికిడి,(జూబ్లీహిల్స్):**
ఓబీసీ మోర్చా చైతన్యపురి డివిజన్ ప్రెసిడెంట్ జంపాల రాజు జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న దీపక్ రెడ్డి కి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.ఈ మేరకు అయన చైతన్యపురి కార్పొరేటర్ రంగా నరసింహ గుప్త, డివిజన్ బిజెపి పార్టీ అధ్యక్షుడు నవీన్ యాదవ్ ఆధ్వర్యంలో ఇంటి ఇంటి ప్రచారం చేసారు.అనంతరం జంపాల రాజు మాట్లాడుతూ,భారీ మెజార్టీతో దీపక్ రెడ్డిని గెలిపించాలని కోరారు. దీపక్ రెడ్డి గెలవడం వల్ల నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందుతుందని అన్నారు.ముఖ్యంగా హిందువుల పై జరుగుతున్న దాడులు, దేవాలయాలపై జరుగుతున్న దాడులు జరగకుండా దీపక్ రెడ్డి అరికడతాడని పేర్కొన్నారు.అట్లాగే బీసీల అభ్యున్నత కోసం కృషి చేస్తాడని తెలిపారు.బీసీలకు మద్దతుగా నిలిచే పార్టీ బిజెపి పార్టీ అని తన అభిప్రాయాన్ని తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గంలోని మైనార్టీలను ఓట్లు దండుకోవడానికి మభ్యపెడుతున్నారని మరి అందరు దాన్ని గ్రహించాలని సూచించారు. అయినప్పటికీ మైనార్టీలు కూడా బిజెపికే మద్దతు ఇస్తున్నారని అన్నారు. ఖచ్చితంగా దీపక్ రెడ్డి భారీ మెజార్టీతో గెలుస్తాడని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో పద్మ రెడ్డి బిజెపి నాయకులు పాల్గొనారు.

# కుల పత్రాలు ఎప్పుడు ఇస్తారు సారూ..?

### మాదాసి,మాదారి కురువ సంక్షేమ సంఘం అధ్యక్షుడు సింధం విఠలయ్య ఆందోళన..

### కుల పత్రాలు వెంటనే జారీ చేయాలంటూ తహసిల్దార్లకు వినతి పత్రాలు..

### షాద్ నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా మాదాసి కురువల ఆందోళన..








**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
మాదాసి కురువ, మాదారి కురువలకు ఎస్సీకుల పత్రాలను వెంటనే జారీ చేయాలని షాద్ నగర్ తాలూకా సంక్షేమ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఎస్సీకుల పత్రాలను వెంటనే జారీ చేయాలని డిమాండ్ చేస్తూ నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండల తాసిల్దార్ కార్యాలయాల్లో వినతి పత్రాలు సమర్పించినట్లు ఆ సంఘం అధ్యక్షులు సింధం విట్టలయ్య మీడియాకు తెలిపారు. ఈ మేరకు అధ్యక్షుడు సింధం విఠలయ్య ఆధ్వర్యంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు శివరాములు,జిల్లా ఉపాధ్యక్షుడు బండ వెంకటేష్ తదితరులు తహసిల్దార్ కు వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,తమది ఏ వెనుకబడిన కులాలకు సంబంధంలేని కులమని,ఎస్సీలలో అంతర్లీనమై ఉందని ఇప్పటికే నిర్ణయించారని గుర్తు చేశారు.రాజ్యాంగం గుర్తించిన కులాలలో మాదాసి కురువ, మాదారి కురువ కులాలు ఎస్సీ జాబితాలో ఉన్నాయని అన్నారు.గతంలో రెవిన్యూ అధికారులు తప్పుడు పేర్లతో తమను బీసీలలో విలీనం చేసి తీరని అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.తమది సంచార జీవనం, వివిధ ప్రాంతాలలో సంచరిస్తూ కష్టపడి జీవిస్తుంటాం..అందుకే రెవెన్యూ అధికారుల ద్వారా జరిగిన ఈ అన్యాయాన్ని తాము గుర్తించలేకపోయామని వారు పేర్కొన్నారు. తమ కుల పెద్దలు జరిగిన వాస్తవాన్ని గుర్తించి తమకు న్యాయం జరగాలని పోరాటం మొదలు పెట్టారని, అయినప్పటికీ ఇప్పటిదాకా తమకు న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు.తమ సమస్యను గత ప్రభుత్వాలన్నింటికీ విన్నవించినప్పటికీ ఇలాంటి ఫలితం రాలేదని,చివరికి ఎస్సీ కమిషన్ దృష్టికి తీసుకువెళ్లగా వారు గుర్తించి తమను వెంటనే ఎస్సీ జాబితాలో చేర్చాలని సిఫార్సు చేశారని అన్నారు.దీనిపై స్పందించి గత ప్రభుత్వాలు తమను ఎస్సీగా గుర్తిస్తున్నట్టు ప్రకటించాలని,కోర్టు ప్రకటన కూడా తమకు అనుకూలంగానే వచ్చిందని అన్నారు. అయితే ఇప్పటిదాకా కుల పత్రాలు మాత్రం జారీ చేయకపోవడంతో ఎలాంటి ప్రయోజనం లేకుండా పోతుందని అన్నారు.ఇటీవల కురువ కులస్తులకు ధృవపత్రాలు జారీ చేసి న్యాయం చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారని, అధికారులు మాత్రం ఇంకా అందుకు అనుగుణంగా పనిచేయడం లేదని అన్నారు.ప్రభుత్వం వీటన్నిటిని పరిగణలోకి తీసుకొని ఇకనైనా తమ కుల ధ్రువపత్రాలను జారీ చేయాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఫరూక్ నగర్ మండల కార్యాలయంలో ఎమ్మార్వో నాగయ్యకు వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా అన్ని మండల కేంద్రాలలో ఎమ్మార్వోలకు వినతిపత్రులను అందజేసినట్లు విట్టల్య తెలిపారు.సంఘం నాయకులు బండల బాలరాజు,మీడియా ప్రధాన కార్యదర్శి కోరే రాజు,మీడియా కన్వీనర్ గొరిగే అర్జున్, బండ కుమార్,సాంబ, రంగయ్య,శివకుమార్, పి.యాదయ్య, ఈశ్వరయ్య,రాజ్ కుమార్,రాజేష్ లతోపాటు ఆరు మండలాల కుల సంఘాల ప్రముఖులు పాల్గొన్నారు.

# ఆన్‌లైన్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

### కొత్తూరు సీఐ నర్సయ్య -కొత్తూరు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు





**ప్రజావినికిడి,(కొత్తూరు):నవంబర్ 06,**
ఆన్‌లైన్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని కొత్తూరు సీఐ నర్సయ్య అన్నారు.గురువారం కొత్తూరు మున్సిపాలిటీ లోని ప్రభుత్వ పాఠశాలలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సైబర్ జగ్రూక్త దివాస్ అంశంపై ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సిఐ నర్సయ్య హాజరై ప్రసంగించారు.సైబర్ నేరగాళ్లు సులభంగా డబ్బులు సంపాదించాలని తప్పుడు మార్గాలను ఎంచుకోని రకరకాల సైబర్ నేరాలతో అమాయక ప్రజలను మోసం చేస్తున్నారని చేశారు.సైబర్ నేరాల నుంచి బయట పడాలంటే అవగాహన ఎంతో అవసరం అన్నారు.సాంకేతికంగా ఎంత అభి వృద్ధి చెందిన అంతే వేగంగా సైబర్ నేరాగాళ్లు మోసాలు చేస్తున్నారని అన్నారు.వాటాప్స్, ఇన్స్టాగామ్, ట్విట్టర్,పేస్‌బుక్, టెలిగ్రామ్ వంటి సోషల్ మీడియా ద్వారా వచ్చే లింకులను ఓపెన్ చేయరాదని సూచించారు. ఆన్‌లైన్‌లో అపరిచితులతో పరిచయాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఆన్‌లైన్‌లో అప్పులు తీసుకురాదన్నారు.సైబర్ నేరాలకు గురైతే 1930 నెంబరుకు ఫిర్యాదు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ అంగూర్ నాయక్,ఎస్సైలు సత్య శిలా రెడ్డి,గోపాలకృష్ణ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కమ్మదనంలో 11వ జోనల్ స్పోర్ట్స్ మీట్ ప్రారంభం

**క్రీడాజ్యోతి వెలిగించిన మార్కెట్ కమిటి చైర్మన్ సులోచన**

**హాజరైన ఏసీపీ లక్ష్మీనారాయణ,సాంఘిక సంక్షేమ గురుకుల జోనల్ ఆఫీసర్ నిర్మల,సిఐ విజయ్ కుమార్,ఎస్ ఐ సుశీల,తహసిల్దార్ నాగయ్య,ఎంపీడీవో బన్సీలాల్,ఎంఈఓ మనోహర్**





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**ఫరుక్ నగర్ మండలంలోని కమ్మదనంలో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల వేదికగా గురువారం 11వ జోనల్ స్పోర్ట్స్ మీట్ ప్రారంభోత్సవ వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మార్కెట్ కమిటీ చైర్మన్ జి.సులోచన ముఖ్య అతిథిగా హాజరై క్రీడాజ్యోతిని వెలిగించి ఒలంపిక్ దీప ప్రజ్వలన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అదేవిధంగా అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ లక్ష్మీనారాయణ, సాంఘిక సంక్షేమ గురుకుల జోనల్ ఆఫీసర్ నిర్మల,సర్కిల్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్,సబ్ ఇన్స్పెక్టర్ సుశీల,తహసిల్దార్ నాగయ్య,ఎంపీడీవో బన్సీలాల్,ఎంఈఓ మనోహర్ సహా పలువురు ఉన్నతాధికారులు విశిష్ట అతిథులుగా హాజరయ్యారు. ఈ వేడుకల సందర్భంగా కమ్మదనం గురుకుల పాఠశాల విద్యార్థినులు చేసిన చక్కని నృత్య ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం పీడీ ఉదయ్ కుమార్ ప్రోగ్రామ్ రిపోర్టును సమర్పించారు. జోనల్ ఆఫీసర్ శ్రీమతి జి.నిర్మల,శ్రీమతి కె. విద్యుల్లత మేడమ్ లు హాజరైన అతిథులను ఘనంగా సత్కరించారు. క్రీడాకారులలో ఉత్సాహం నింపే లక్ష్యంతో ఈ జోనల్ మీట్ మూడు రోజుల పాటు కొనసాగన్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇతర గురుకుల పాఠశాల ప్రిన్సిపల్స్,వ్యాయామ ఉపాధ్యాయులు, ఎస్కార్ట్ టీచర్లు,అధికారులుతల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పై అవగాహన





**ప్రజావినికిడి,(వాజేడు):నవంబర్ 7,** పేరూరు ఎస్సై గుర్రం కృష్ణప్రసాద్ అద్వర్యలో దర్మవరంలో యువతకు అవగాహనా సదస్సు నిర్వహించారు సైబర్ నేరాలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి.అని టెక్నాలజీని వాడుకుని నేరగాళ్లు, ప్రజలకు తెలియకుండానే వారి డబ్బులను దోచుకుంటున్నారు. వాట్సాప్,ఫేస్‌బుక్, ఇతర యాప్‌లు, లింకులు, ఈ-మెయిల్స్‌తో హ్యాకర్లు మోసాలకు పాల్పడుతున్నారు. దాంతో పోలీసులు అప్రమత్తమై నేరాలపై దృష్టి పెట్టారు.ప్రజలు, విద్యార్థులు, యువకులు వారి ఉచ్చులో పడకుండా విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నారు. అనవసర లింక్‌లను క్లిక్ చేయడం వల్ల కలిగే అనర్థాలు, నష్టాలపై . గుర్తు తెలియని, అపరిచిత వ్యక్తులతో ఫోన్‌కాల్స్,వాట్సాప్, ఫేస్ బుక్ చాటింగ్‌కు దూరంగా ఉండాలని, ఓటీపీలు వస్తే ఎవరికీ చెప్పవద్దని ఎప్పటికప్పుడు అవగాహనా సదస్సు లు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమం లో సివిల్,సిఆర్పిఎఫ్ పోలీసులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# విద్య శాఖలో అమ్మకు అక్షర మాల



**ప్రజావినికిడి,(వాజేడు):నవంబర్ 7,**
మండల సమైక్య మండల విద్యాశాఖ డిఆర్ డిఎ సమన్వయంతో సంపూర్ణ అక్షరాస్యత సాధించే లక్ష్యంతో మండల విద్యాశాఖ అధికారి తేజవత్ వెంకటేశ్వరరావు అధ్యక్షతన మహిళా సంఘాలకు రిసోర్స్ పర్సన్స్ లతో ఒకరోజు శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో ఉల్లాస్, టాస్ జిల్లా సమన్వయకర్త పీర్ల కృష్ణ బాబు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, అమ్మకు అక్షరమాల అనే కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అనివార్య కారణాల వల్ల చదువుకు దూరమైనటువంటి పెద్దవారిని మరియు మహిళలను మరలా చదువు వైపు ప్రోత్సహించి దీని ద్వారా వయోజనులను వృద్ధిలోకి తీసుకురావడం జరుగుతుందని తెలియజేసారు. ఎంఈఓ మాట్లాడుతూ, మహిళల్లో అక్షర జ్యోతులు వెలిగించాలని
ప్రభుత్వం సంకల్పించింది నిరక్షరాస్యత నిర్మూలన అర్ధంతరంగా చదువు మానేసిన వారికి విద్యను అందించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్యచరణ చేశాయని తెలియజేశారు. వాజేడు మండలంలో లెర్నర్స్1449, వాలంటీర్స్177 మందిని గుర్తించి మ్యాచింగ్ బ్యాచ్ చేసి ఒక వాలంటరీకి 10 పదిమంది లెర్నర్సను విభజన చేసి విద్యను అందించే విధంగా కార్యక్రమాలు చేస్తామని తెలిపారు. ఏపిఎం సతీష్ మాట్లాడుతూ, మండలంలో సంపూర్ణ అక్షరాస్యత ఆశయంగా ప్రత్యేక కార్యచరణతో మండల నిరక్షరాశులను గుర్తింపు చేపడతామని ఈ ప్రక్రియను మండల విద్యాశాఖ తో పాటు గ్రామీణ అభివృద్ధి శాఖల సహకారంతో ముందుకు వెళ్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలోఎపిఎం, సతీష్,సిఆర్పి లు రాజేశ్వరి,సునీత,ల సిసి,లు మల్లీశ్వరి, వెంకటలక్ష్మి, సత్యనారాయణ, అకౌంటెంట్ భవాని,విఓఎ లు విఓ పాలకవర్గం సభ్యులు పాల్గొన్నారు.ద

# సంపంగి ప్రీమియర్ లీగ్ సీజన్-2 విజయవంతం

**విజేత:వారియర్స్ జట్టు కెప్టెన్ సురేష్ సంపంగి**






**ప్రజావినికిడి,(చిలుకూర్):ప్రతినిది:**
చిలుకూరు: సంపంగి ప్రీమియర్ లీగ్ (ఎస్ పి ఎల్ ) సీజన్-2 క్రికెట్ టోర్నమెంట్ హాట్‌స్పాట్ క్రికెట్ గ్రౌండ్,చిలుకూరులో విజయవంతంగా నిర్వహించారు. పాల్గొన్న జట్లు:టీమ్ వారియర్స్,టీమ్ రైసింగ్ సన్స్,టీమ్ టైగర్స్,టీమ్ విక్టరీ,టీమ్ సూపర్ కింగ్స్,టీమ్ విన్నర్స్,టీమ్ లేడీ లయన్స్,టీమ్ లేడీ టైగర్స్,ఈ టోర్నమెంట్‌లో పాల్గొన్న జట్లలో అద్భుతమైన ఆటతీరును కనబరుస్తూ వారియర్స్ జట్టు విజేతగా నిలిచింది. విజేత జట్టుకు కెప్టెన్‌గా సురేష్ సంపంగి నాయకత్వం వహించారు. ఈ సందర్భం గా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగాఏనుగు రవీందర్ రెడ్డి (కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు %ద% మాజీ ఎమ్మెల్యే )డాక్టర్ పల్నాటి వెంకట రెడ్డి (బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకుడు)జాఫర్ (సీనియర్ జర్నలిస్ట్)రాంబాబు (ఏసిపి కొండాపూర్) బెల్లంకొండ నాగలక్ష్మి (సినిమా నిర్మాత) బుర్ర శ్రీనివాస్ (సీనియర్ జర్నలిస్ట్) తదితరులు హాజరై ఆటగాళ్లను అభినందించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, యువతలో క్రీడా స్ఫూర్తి, జట్టు భావన, ఆరోగ్య పరిరక్షణకు ఇటువంటి క్రీడా కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. క్రీడల ద్వారా శారీరక, మానసిక అభివృద్ధితో పాటు స్నేహభావం పెంపొందుతుందని తెలిపారు. సంపంగి గ్రూప్ అఫ్ కంపెనీస్ చైర్మన్ లయన్ డాక్టర్ రమేష్ సంపంగి పాల్గొన్న జట్లకు,సిబ్బందికి, మీడియా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

# మట్టి దొంగల గుండాగిరీ..!

## సమాచారం సేకరిస్తున్న రిపోర్టర్ పై దాడికి యత్నం..

**లోకల్ రిపోర్టర్లు ఉండగా మీరెందుకు వచ్చారంటూ బూతు పురాణం..**

**కొందుర్గు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన బాధిత రిపోర్టర్..**

**ప్రభుత్వ భూమిలో మట్టి తవ్వకు పోతున్న మాయగాళ్లు..**

**రంగారెడ్డి జిల్లా మైనింగ్ అధికారులకు ఫిర్యాదు..**

**సంబంధిత రెవెన్యూ అధికారి మాట కూడా వినని వైనం..**

**సదరు వ్యక్తిపై పోలీస్ స్టేషన్లో ఎమ్మార్వో కార్యాలయం సిబ్బంది ఫిర్యాదు..**



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
నియోజకవర్గంలో మట్టి దొంగలు రెచ్చిపోతున్నారు. తమ అక్రమ వ్యాపారానికి అడ్డుగా వస్తే ఊరుకునేది లేదంటూ బెదిరింపులకు దిగడమే గాక ఒక అడుగు ముందుకేసి దాడి చేసే ప్రయత్నాలు కూడా చేస్తున్నారు. అక్రమ మట్టి వ్యాపారంలో అందె వేసిన చేయిగా తమ కార్యకలాపాలు కొనసాగిస్తూ ప్రశ్నించిన వారిపై తమ పవర్ చూపే ప్రయత్నం చేస్తున్నారు. సరిగ్గా ఇలాంటి సంఘటనే రంగారెడ్డి జిల్లా కొందుర్గ్ మండలం కస్తూర్బా గాంధీ హాస్టల్ దగ్గర గురువారం చోటుచేసుకుంది. కస్తూరిబా గాంధీ హాస్టల్ సమీపంలో ఉన్న సర్వేనెంబర్ 109 పూర్తిగా ప్రభుత్వ భూమి. అక్రమార్కులు సరిగ్గా ఇదే భూమిని టార్గెట్ గా చేసుకుని మట్టిని దోచుకుంటున్నారు. పట్ట పగలు జెసిబిలు పెట్టి టిప్పర్ల ద్వారా భారీ ఎత్తున మట్టి తరలింపు చేస్తున్నారూ. రాత్రుల్లో అయితే విచ్చలవిడిగా వాహనాలు నడుస్తున్నాయని పెద్ద ఎత్తున ఇటాచిలతో కూడా భారీ శబ్దాలతో వాహనాలు వెళ్తూ ఉంటాయని స్థానికంగా తెలుస్తుంది. స్థానికుల ద్వారా సమాచారం తెలుసుకున్న రిపోర్టర్లు అక్కడికి చేరుకుని జరుగుతున్న తతంగం విషయంలో కొందుర్గు తహసిల్దార్ కు ఫోన్ చేసి సమాచారం చేరవేసారు. సమాచారం అందుకున్న వెంటనే సంబంధిత రెవెన్యూ అధికారినీ అక్రమంగా మట్టి తరలించే స్థలానికి పంపించారు. సంబంధిత అధికారి అక్రమంగా మట్టి తరలిస్తున్న టిప్పర్, జెసిబిని పోలీస్ స్టేషన్ కు తరలించమని చెప్పగా మట్టి మాఫియా మాత్రం ఏమాత్రం అధికారి మాట వినకుండా టిప్పర్ను తప్పించారు. ఆగ్రహించిన సదరు రెవిన్యూ సిబ్బంది లారీ యజమానిపై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.



**రిపోర్టర్ల పై రౌడీయిజం**

ఈ అక్రమ దందా విషయాన్ని తహసిల్దార్ కు సమాచారం చేరవేసినందుకు మట్టి మాఫియాకు చెందిన మాలిక్,సంతోష్ రెడ్డి అనే వ్యక్తులు రిపోర్టర్ల పై తమ రౌడీయిజం చూయించారు. ఒక స్థాయిలో రిపోర్టర్ ని కొట్టడానికి కూడా ప్రయత్నించదంతో సదరు రిపోర్టర్ కొందుర్గు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.

# రాజ్యాంగ సవరణతో బిసి రిజర్వేషన్ సాధ్యం

**బీసీలకు 42% రిజర్వేషన్లు కోసం పోరాడుతాం -బీసీ జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తోటకూరి శ్రీకాంత్ గౌడ్**



**ప్రజావినికిడి,(వాజేడు):నవంబర్ 7,**
బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ములుగు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు ములుగు జిల్లా బీసీ జేఏసీ కమిటీ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం బీసీ జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తోటకూరి శ్రీకాంత్ గౌడ్ సభా అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీసీ జేఏసీ ములుగు జిల్లా చైర్మన్ ముంజల బిక్షపతి గౌడ్ హాజరై మాట్లాడుతూ,వచ్చే స్థానిక ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని 9వ షెడ్యూల్లో చేర్చాలని రాజ్యాంగ సవరణ చేయాలని వచ్చే పార్లమెంటు సమావేశంలో బిసి బిల్లు ప్రవేశపెట్టాలని ఆయన డిమాండ్ చేశారు బీసీల 42% కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాలని తెలంగాణలోని బిజెపి కాంగ్రెస్ ఎంపీలు, బీసీమంత్రులు రాజీనామాలు చేయాలని రాజ్యాంగ సంక్షోభం ఏర్పడితేనే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు అవుతాయని నిరసన కార్యక్రమంలో ఆయన అన్నారు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం మరో తెలంగాణ ఉద్యమాన్ని మరో జిల్లా ఉద్యమాన్ని నిర్మిస్తామని రాజకీయాలకతీతంగా పార్టీలు జెండాలు ముఖ్యం కాదని ఎజెండా బిసి అని ముంజల అన్నారు. బీసీ ఉద్యమంలో మైనార్టీలు ఎస్సీ ఎస్టీలు కుల సంఘాలు ఉద్యోగ సంఘాలు మేధావులు విద్యార్థులు ప్రతి ఒక్కరూ పాల్గొనాలని నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అన్నారు ఈ నల్ల బ్యాడ్జీల నిరసన కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మోకు దెబ్బ జిల్లా అధ్యక్షులు గుండెబోయిన బిక్షపతి గౌడ్ బీసీ జెఎసి ములుగు మండల అధ్యక్షులు రామంచి రామ ప్రతాప్,బిసి జేఏసీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కందకట్ల సారయ్య, సామాజిక న్యాయవేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు యాసబోయిన సాంబయ్య యాదవ్, వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు బీసీ జేఏసీ ములుగు జిల్లా ఉపాధ్యక్షులు వీరబాబు బీసీ జేఏసీ ములుగు జిల్లా నాయకులు గంద్రకోట జంపన్న మల్లంపల్లి మండల సాధన సమితి వ్యవస్థకు అధ్యక్షులు గోల్కొండ రాజు సిపిఐ పార్టీ ములుగు మండల కార్యదర్శి ముత్యాల రాజు ప్రజాసేన వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మ కంటి రమేష్ వర్మ బీసీ జేఏసీ ములుగు జిల్లా నాయకులు కారు పోతుల యాదగిరి గౌడ్ కాకి రవిపాల్ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కాకి అశోక్ బాబు మాదిగ సామాజిక న్యాయవేదిక రాష్ట్ర అధ్యక్షులు భూక్య దేవా నాయక్ సామాజిక న్యాయవేదిక ములుగు జిల్లా అధ్యక్షులు పి శ్యామల నాయక్ గౌడ్ జేఏసీ బీసీ నాయకులు చంద్రగిరి కుమార్ యాదవ సంఘం రాష్ట్ర నాయకులు మెరుగు రాజు యాదవ్ టిఆర్ఎస్ నాయకులు కుక్కల సంపత్ గౌడ జేఏసీ నాయకులు గుండు రజినీకాంత్ గౌడ్ తదితర ప్రజా సంఘ నాయకులు పాల్గొన్నారు.

# విద్యాసంస్థల సమాఖ్యకు ఎదురుదెబ్బ

## 8న సభ నిర్వణకు పోలీసులు అనుమతి నిరాకరణ

హైదరాబాద్,**నవంబర్6ప్రజావినికిడ** ఉన్నత విద్యా సంస్థల సమాఖ్య ఆధ్వర్యంలో ఈ నెల 8న ఎల్‌బీ స్టేడియంలో నిర్వహించ తలపెట్టిన స్వాంతన మహాసభకు ప్రభుత్వం అనుమతి నిరాకరించింది. సరూర్‌నగర్, ఉప్పల్, పరేడ్‌గ్రౌండ్ మైదానాల్లోనూ సభలకు అనుమతి నిరాకరించగా.. ఈ మేరకు హైదరాబాద్ పోలీస్ కమిషనర్ కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. అసెంబ్లీ పరిసర ప్రాంతాల్లో ఎలాంటి సభలను అనుమతించడం లేదని.. ఉన్నత విద్యా సంస్థల సమాఖ్య పెట్టుకున్న దరఖాస్తును తిరస్కరించినట్లు తెలిపింది. దీనిపై సమాఖ్య ఈసీ మెంబర్స్ ఈ అంశంపై హైకోర్టును ఆశ్రయించారు. శుక్రవారం ఉదయం హైకోర్టు ఈ అంశంపై అత్యవసర విచారణ జరుపనున్నది. ఎల్‌బీ స్టేడియంలో కాకపోతే సికింద్రాబాద్, ఉప్పల్, సరూర్‌నగర్ స్టేడియాల్లో సభను నిర్వహించుకునేందుకు అవకాశం ఇవ్వాలని పోలీసులను కోరగా.. అనుమతి నిరాకరించారు. 8వ తేదీన అధ్యాపకుల స్వాంతన సభను బండ్లగూడలోని అరోరా ఇంజినీరింగ్ క్యాంపస్‌కి మార్చాలని నిర్ణయించారు. శుక్రవారం హైకోర్టు ఇచ్చే తీర్పును బట్టి మహాసభను ఎక్కడ నిర్వహించాలనేది ఉన్నత విద్యా సంస్థల సమాఖ్య నిర్ణయించనున్నది. తాజా పరిణామాల నేపథ్యంలో ఈ నెల 11న తలపెట్టిన విద్యార్థుల మహార్యాలీని 15వ తేదీకి వాయిదా వేసినట్లు ఈసీ కోర్ కమిటీ సభ్యులు వెల్లడించారు.

# జూబ్లీహిల్స్‌లో వేడెక్కిన ప్రచారం

## కోడికూరపై పాటపాడి ఆకట్టుకున్న కాంగ్రెస్ ఎమ్మెల్యే



హైదరాబాద్,,**నవంబర్6ప్రజావినికిడి,** అన్ని ప్రధాన పార్టీలకు జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రతిష్టాత్మకంగా మారింది. ఎన్నిక తేదీ దగ్గరపడుతుండటంతో హోరాహోరీగా ప్రచారం చేస్తున్నాయి. కాంగ్రెస్ తరఫున వీ నవీన్ యాదవ్ ఉపఎన్నికలో పోటీ చేస్తున్నారు. జోరుగా ప్రచారంలో పాల్గొంటున్నారు. ఇక, నవీన్ యాదవ్‌కు మద్దతుగా కాంగ్రెస్ పార్టీకి చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు సైతం చురుగ్గా ప్రచారంలో పాల్గొంటున్నారు. బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారంలో పాల్గొన్నారు. తమ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను గెలిపించాలని ప్రజలను కోరారు. అశ్వారావు పేట కాంగ్రెస్ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారంలో పాల్గొన్నారు. ఆయన చాలా వినూత్నంగా ప్రచారం చేశారు. ప్రచారం సందర్భంగా ఓ చికెన్ షాపులో ఆయన సందడి చేశారు. చికెన్ కొట్టడంతో పాటు చికెన్‌పై పాట పాడి అందర్నీ ఆశ్చర్యపరిచారు. 'కొయ్యక కొయ్యక నేను కోడిని కోసి వండుకుంటే..' అని పాట సాగుతుంది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఆ వీడియోపై స్పందిస్తున్న నెటిజన్లు ఎమ్మెల్యే పాటపై ప్రశంసలు కురిపిస్తున్నారు.

# నేటి కేబినేట్ భేటీ వాయిదా

## 12న జరపాలని నిర్ణయం

హైదరాబాద్,,**నవంబర్6ప్రజావినికిడి,** నేడు జరగాల్సిన తెలంగాణ కేబినెట్ సమావేశం వాయిదా పడింది. ఈ నెల 12వ తేదీన తిరిగి మధ్యాహ్నం 3 గంటలకు కేబినెట్ సమావేశం జరగనుంది. సీఎం రేవంత్ అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి మంత్రులు, ఉన్నతాధికారులు హాజరు కానున్నారు. హైకోర్టు తీర్పు కారణంగా వాయిదా పడిన స్థానిక ఎన్నికలపై చివరిసారిగా జరిగిన కేబినెట్‌లోనూ క్లారిటీ రాలేదు. నవంబర్ 7న జరిగే మంత్రివర్గ సమావేశంలో తుది నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. కానీ శుక్రవారం జరగాల్సిన కేబినెట్ సమావేశాన్ని ఈ నెల 12వ తేదీకి ప్రభుత్వం వాయిదా వేసింది. స్థానిక ఎన్నికల్లో పోటీ చేసేందుకు అమల్లో ఉన్న ఇద్దరు పిల్లల నిబంధనను ఎత్తివేస్తున్నట్టు గత కేబినెట్ సమావేశం సందర్భంగా ప్రకటించిన సంగతి తెలిసిందే. తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం-2018లోని సెక్షన్ 21(3)ని తొలగించేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వివరించారు.

-----------

# రేవంత్ వ్యాఖ్యలపై బిఆర్ఎస్ ఆగ్రహం

## ఎన్నికల అధికారిని కలిసి ఫిర్యాదు




హైదరాబాద్,,**నవంబర్6ప్రజావినికిడి,** ముస్లింల పట్ల బెదరింపు ధోరణితో సిఎం రేవంత్ రెడ్డి మాట్లాడారని, అతనిపై చర్య తీసుకోవాలని బీఆర్కే భవన్‌లో రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి సుదర్శన్ రెడ్డిని కలిసిన శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి, మాజీ ఎమ్మెల్యేలు జీవన్ రెడ్డి, మహ్మద్ షకీల్, బీఆర్ఎస్ నేతలు ప్లలె రవికుమార్, కిశోర్ గౌడ్, సల్మాన్‌ఖాన్‌తో పాటు ఇతర బీఆర్ఎస్ మైనార్టీ నేతలు కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ముస్లింలపై జరుగుతున్న దాడులు, ముస్లింలపై సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై ఎన్నికల ప్రధానాధికారికి బీఆర్ఎస్ నేతలు ఫిర్యాదు చేశారు. తక్షణమే రేవంత్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ సుదర్శన్ రెడ్డిని కోరారు. ముస్లింలపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సీఈవో సుదర్శన్ రెడ్డికి వేర్వేరుగా బీఆర్ఎస్ ముఖ్య నేతలు, మైనార్టీ నేతలు ఫిర్యాదు చేశారు.

-----------

# భూ వివాదంలో డమ్మీ తుపాకితో కాల్పులు

## విచారణ చేపట్టిన పోలీసులు

మెదక్,,**నవంబర్6ప్రజావినికిడి,** ఇద్దరి మధ్య నెలకొన్న భూవివాదం.. ఉద్రిక్త పరిస్థితులకు దారి తీసింది. పంట కోసేందుకు సిద్ధమైన రైతును అడ్డుకునేందుకు ప్రత్యర్థి డమ్మీ తుపాకీతో బెదిరింపులకు గురి చేశాడు. ఈ ఘటన మెదక్ జిల్లా పరిధిలోని హవేలీఘన్‌పూర్ గ్రామ పరిధిలో గురువారం ఉదయం చోటు చేసుకుంది.ఎల్లం అనే రైతు తన వరి పంటను కోసేందుకు సిద్ధమయ్యాడు. అయితే హైదరాబాద్‌కు చెందిన హరినాథ్ అనే వ్యక్తి తన అనుచరులతో ఆ పొలం వద్దకు చేరుకున్నాడు. పంట కోసేందుకు వీల్లేదని, ఈ భూమి తనదని డమ్మీ తుపాకీతో ఎల్లంను బెదిరించాడు. దీంతో తీవ్ర ఆందోళనకు గురైన ఎల్లం పోలీసులకు సమాచారం అందించాడు. పొలం వద్దకు చేరుకున్న పోలీసులు విచారణ చేపట్టారు. హరినాథ్ వద్ద ఉన్న డమ్మీ తుపాకీని స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం ఈ భూవివాదం కోర్టులో ఉందని, వరి పంటను కోసేందుకు ఎల్లం కోర్టు నుంచి స్టే ఆర్డర్ తెచ్చుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# అబద్ధాలు చెప్పడంలో బిఆర్ఎస్,బిజేపీ పోటీ

## అప్పుడు సాధ్యం కానిది ఇప్పుడు అవుతుందా? బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఎందుకు సన్నబియ్యం ఇవ్వడం లేదు


## మంత్రి పొంగులేటి సమక్షంలో భారీ చేరికలు



**ప్రజావినికిడి,(జూబ్లీహిల్స్):**
జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్ధి నవీన్ యాదవ్ గెలుపు తధ్యమని తెలిసి బిఆర్ఎస్, బిజేపీలు లేనిపోని అబద్దాలతో ప్రజలను మభ్యపెడుతున్నాయనిరాష్ట్ర రెవెన్యూ ,హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి, రెహమత్ నగర్ డివిజన్ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం రెహ్మత్‌నగర్ డివిజన్‌లో వివిధ పార్టీలకు చెందిన వందలాది మంది నాయకులు గురువారం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమక్షంలో రెహమత్ నగర్ డివిజన్ ఇన్‌ఛార్జి కొలను హనుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తీర్ధం పుచ్చుకున్నారు.వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి మంత్రి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ, జూబ్లీహిల్స్‌లో ఉప ఎన్నిక కాంగ్రెస్ అభివృద్ధి, సంక్షేమానికి,బిఆర్ఎస్ అబద్దాలకు మధ్య జరుగుతున్న యుద్దమని ఆయన సరిపోల్చారు.గత పదేళ్లలో ఈ నియోజకవర్గాన్ని గాలికి వదిలేసిన బిఆర్ఎస్ ఇప్పుడు వేలాది కోట్లు ఖర్చు చేశామని చెప్పడం హాస్యాస్పదమని అన్నారు.అప్పుడు సాధ్యం కానిది ఇప్పుడు అవుతుందా? అని ప్రశ్నించారు.రెండేళ్లలో కాంగ్రెస్ చేసిన అభివృద్దిలో భాగంగా ఇప్పుడు నియోజకవర్గంలో 400 కోట్ల రూపాయిల పనులు జరుగుతున్నాయని, 14వేల కొత్త రేషన్ కార్డులు వచ్చాయని, 8వేల మంది పేర్లు రేషన్ కార్డులలో చేరాయని మంత్రి పొంగులేటిగుర్తుచేశారు. రాష్ట్రంలో 10 లక్షల రేషన్ కార్డులు ఇచ్చామని తెలిపారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చేస్తున్న ఆరోపణలపై పొంగులేటి తీవ్రంగా స్పందించారు. తెలంగాణలో ప్రజలకు పంపిణీ చేస్తున్న సన్నబియ్యంలో సగం ఖర్చు కేంద్రానిదే అని కిషన్ రెడ్డి చెబుతున్నారని, అలాంటప్పుడు బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఎందుకు సన్నబియ్యం ఇవ్వడం లేదని మంత్రి పొంగులేటి ప్రశ్నించారు.తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం నుంచి కూడా కేంద్రం వాటా పెరగడం లేదని లబ్ధిదారుల సంఖ్యను పెంచడం లేదని విమర్శించారు.పేదలు కూడా ధనవంతులు తిని బియ్యంతోనే అన్నం తినాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో సన్న బియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టామని అదే విధంగా రాష్ట్రంలో కొత్తగా 10 లక్షల కు పైగా రేషన్ కార్డులను ఇవ్వడం జరిగిందని అలాగే పది సంవత్సరాల నుంచి రేషన్ కార్డుల్లో పేరు నమోదు కోసం ఎదురుచూస్తున్న దాదాపు 13 లక్షల మంది పేర్లను రేషన్ కార్డులలో నమోదు చేశామని తెలిపారు.బిఆర్ఎస్,బిజేపీ చెప్పే అవాస్తవాలను ప్రజలు నమ్మేస్థితిలో లేరని,ఈనెల 11న జరిగే ఎన్నికలు14న జరిగే ఓట్ల లెక్కింపుతో వారికి బుద్ది చెబుతారన్న నమ్మకాన్ని మంత్రి పొంగులేటి వ్యక్తం చేశారు.

## శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున మరకత లింగ స్వామి

# ఆలయంలో ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు







**ప్రజావినికిడి,(నాగోల్): ప్రతినిధి,నవంబర్,6**
నాగోల్ పరిధి మమత నగర్ బసవేశ్వర కాలనీలోని శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున మరకత లింగ స్వామి ఆలయంలో శ్రీశైల మల్లికార్జున సమాజోత్తన ఫౌండేషన్ ట్రస్ట్, కార్యనిర్వాహణ సేవాదళ్ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని ఉదయం నుండి విశేషమైన పూజలు నిర్వహించారు. భక్తులు వివిధ ప్రాంతాల నుండి వచ్చి దీపాలు వెలిగించి ఆ పరమేశ్వరుడి అనుగ్రహం పొందారు. అట్లాగే సాయంత్రం అభిషేకాలు, అర్చనలు,హారతులు, ఆకాశ దీపోత్సవం, జ్వాలాతోరణం శివపార్వతుల ఊరేగింపు ఎంతో వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ వేడుకలకు సదరన్ స్పైస్ గ్రూప్ ఆఫ్ హోటల్స్ అదినేత నందకుమార్ లింగాయత్ దంపతులు పాల్గొని ఆ పరమేశ్వరుని దర్శించుకున్నారు. అనంతరం ఆయనను ట్రస్ట్ సభ్యులు సన్మానించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ గుడి స్థాపించిన రెండేళ్ల నుండి ఇక్కడ ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ చుట్టుపక్కల ప్రాంతంలో ఈ విధంగా జ్వాలాతోరణం, ఆకాశ దీపోత్సవం ఎవరు చేయరని మా వద్దనే ప్రత్యేకమని అన్నారు. అట్లాగే హైదరాబాద్ ప్రాంతంలో మరకత లింగ దేవస్థానం ఎక్కడా లేదని నాగోల్ లోనే ఉందని అన్నారు. ఆ పరమేశ్వరుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు.ఈనెల 18వ తేదీన శివపార్వతుల కళ్యాణం ఉంటుందని కావున భక్తులు, కాలనీవాసులు, ఇతర కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు, గౌరవాధ్యక్షులు నేతి మహేష్, వీర మల్లేశం, కార్యదర్శి వాలి బసవరాజ్, కోశాధికారి జగదేవ్ హిరేమట్, కర్ణాకర్, ట్రస్ట్ సభ్యులు, కార్యవర్గ సభ్యులు, బంధుమిత్రులు,కాలనీ వాసులు,ఇతర కాలనీవాసులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సాంకేతికత ద్వారా ప్రజలకు సుపరిపాలన

## డేటా-డ్రివెన్ గవర్నెన్స్ - పాలనలో టెక్నాలజీ పై సిఎం చంద్రబాబు సమీక్ష



అమరావతి**నవంబర్6ప్రజావినికిడి,**
సాంకేతికత ద్వారా ప్రజలకు సుపరిపాలన అందించాలని, గ్రామ సచివాలయాన్ని విజన్ యూనిట్‌గా మార్చి సమర్ధంగా వాడాలని సిఎం చంద్రబాబు అన్నారు. రియల్‌టైమ్ గవర్నెన్స్‌లో పౌరుల డేటా పొందుపరిచామని, 42 విభాగాల్లో డేటా మొత్తం అందుబాటులోకి తెచ్చామని సిఎం చంద్రబాబు అన్నారు. డిజిలాకర్‌లో విద్యార్థుల అన్ని ధ్రువపత్రాలు, ప్రజల హెల్త్ రికార్డులు ఉండాల్సిందేనని అన్నారు. వైద్యుడి వద్దకు వెళితే డిజిలాకర్‌లో హెల్త్ రికార్డులు లభించాలి. వీలైనంత త్వరగా దస్త్రాలు పూర్తి చేస్తే ప్రభావవంతంగా ఉంటుంది. డేటా లేక్‌లో అన్ని విభాగాల డేటా తెలుసుకోవచ్చు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా టెక్నాలజీని వినియోగించాలి. రూల్ ప్రకారం లేకపోవడం వల్ల 60-70 శాతం పనులు లిటిగేషన్లలోఉంటున్నాయి. ఏఐని వాడితో జీవోల ద్వారా లిటిగేషన్లు రాకుండా నివారించవచ్చన్నారు. శాఖలవారీగా లక్ష్యాలు, సాధించిన అభివృద్ధిపై దృష్టి పెట్టాలని మంత్రులు,ఉన్నాధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. సచివాలయం లో డేటా-డ్రివెన్ గవర్నెన్స్ - పాలనలో టెక్నాలజీ - ఆర్టీజీఎస్‌తో సమన్వయంపై మంత్రులు, అన్ని జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. శాఖల వారీగా ఎవరు, ఎన్ని దస్త్రాలు ఎన్ని రోజుల్లో క్లియర్ చేస్తున్నారో తెలపాలన్నారు. ఇటీవల తుపానులో సాంకేతికతతో ప్రాణ, ఆస్తి నష్టం తగ్గించగలిగాం. డేటా ఆధారిత పాలన అత్యంత కీలకమైన అంశంగా మారింది. దీర్ఘ, మధ్య, స్వల్పికాలిక లక్ష్యాల మేరకు ప్రణాళికలు రూపొందించాలి. దానికి అనుగుణంగానే విజన్ ప్రణాళికలు రూపొందించాం. 2017 విజన్ డాక్యుమెంట్ లక్ష్యాల మేరకు అందరూ పనిచేయాలి. టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేసి విజన్ ఎ÷-లాన్‌ను అమలు చేస్తాం. ప్రతి నియోజకవర్గానికీ ఓ సీనియర్ అధికారి నేతృత్వంలో టాస్క్‌ఫోర్స్ పనిచేస్తుందని సీఎం చంద్రబాబు చెప్పారు. దీర్ఘకాలిక, మధ్యకాలిక, స్వల్పకాలిక లక్ష్యాలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించుకుని పౌరులకు సుపరిపాలన అందించాలని అన్నారు. అదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని.. దానికి అనుగుణంగానే విజన్ ప్రణాళికలను రూపొందించామని వెల్లడించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నదే లక్ష్యం కావాలని సూచించారు. గ్రామ సచివాలయాన్ని విజన్ యూనిట్‌గా మార్చుకుని సమర్ధంగా ఆ విభాగాన్ని వినియోగించుకుందామని అధికారులకు తెలిపారు. అంతా కలిసి కట్టుగా పనిచేసి ఇటీవల వచ్చిన తుఫానును టెక్నాలజీ వినియోగంతో ప్రాణ, ఆస్తి నష్టాన్ని బాగా తగ్గించగలిగామని సీఎం అన్నారు. రాష్ట్రస్థాయి నుంచి క్షేత్రస్థాయి వరకూ ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేసి ప్రాణ, ఆస్తి నష్టాన్ని నివారించగలిగామన్నారు. డేటా ఆధారిత పాలన అనేది ఇప్పుడు అత్యంత కీలకమైన అంశంగా మారిందని చెప్పుకొచ్చారు. క్వాంటం కంప్యూటర్‌ను వచ్చే జనవరి నుంచే అమరావతిలో ప్రారంభించబోతున్నామని తెలిపారు. సీఎఫ్ఎంఎస్ వ్యవస్థ ద్వారా సమర్ధంగా వనరుల్ని వినియోగించగలుగుతున్నామని అన్నారు. గత ప్రభుత్వ చేసిన విధ్వంసాన్ని చక్కదిద్దుతూ ఉన్న సమస్యల్ని ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామని సీఎం తెలిపారు. 2047 విజన్ డాక్యుమెంట్ లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు పనిచేయాలని కోరుతున్నామని అన్నారు. నెలవారీ, త్రైమాసిక లక్ష్యాలను ఏర్పాటు చేసుకుని ఫలితాలను సాధించాలని సూచించారు. నిర్దిష్ట ప్రమాణాలకు అనుగుణంగానే ప్రభుత్వం పౌరసేవలు అందించాల్సి ఉందని అభిప్రాయపడ్డారు.

# ఏపీఎస్ ఆర్టీసీలో 9 వేల ఉద్యోగాల భర్తీకి సిఫారసు..

**గత ప్రభుత్వ నిర్ణయాలపై బోర్డు సమీక్ష**

**కొనకళ్ల నారాయణ అధ్యక్షతన విజయవాడలో ఏపీఎస్ఆర్టీసీ పాలకమండలి సమావేశం**

**గత ప్రభుత్వ హయాంలోని అద్దె బస్సుల ఒప్పందాలపై సమీక్ష**

**విద్యుత్ బస్సుల అమలు, నిర్వహణ, చార్జింగ్ స్టేషన్లపై కీలక చర్చ**

**ఉద్యోగుల సమస్యలు, కారుణ్య నియామకాలపై సంఘాల నుంచి వినతులు**



**అమరావతి,నవంబర్6ప్రజావినికిడి,**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఏపీఎస్ఆర్టీసీ) ప్రక్షాళన దిశగా నూతన పాలకమండలి కీలక అడుగులు వేస్తోంది. సంస్థలో ఖాళీగా ఉన్న 9 వేలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేయాలని ప్రభుత్వానికి సిఫారసు చేయడంతో పాటు, గత ప్రభుత్వ హయాంలో తీసుకున్న కొన్ని వివాదాస్పద నిర్ణయాలపై సమీక్ష జరపాలని నిర్ణయించింది. నిన్న విజయవాడలోని ఆర్టీసీ ప్రధాన కార్యాలయంలో సంస్థ చైర్మన్ కొనకళ్ల నారాయణ రావు అధ్యక్షతన పాలక మండలి సమావేశం జరిగింది.

ఈ సమావేశంలో ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమల రావు, వైస్ చైర్మన్ మునిరత్నం, జోనల్ చైర్మన్లు, బోర్డు డైరెక్టర్లు పాల్గొన్నారు. ఆర్టీసీని ఆర్థికంగా బలోపేతం చేస్తూనే, ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యమని కొనకళ్ల నారాయణ తెలిపారు. గత ప్రభుత్వంలో తీసుకున్న నిర్ణయాలను సమీక్షించడంతో పాటు, భవిష్యత్ కార్యాచరణపై చర్చించి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు.

**గత అద్దె బస్సుల ఒప్పందాలపై దృష్టి**
గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆర్టీసీకి అద్దె బస్సుల విషయంలో తీసుకున్న నిర్ణయాలపై సమావేశంలో ప్రధానంగా చర్చించారు. నిబంధనలకు విరుద్ధంగా సుమారు 200 అద్దె బస్సుల లీజు పరిమితిని పెంచి, యజమానులకు లబ్ధి చేకూర్చడం వల్ల సంస్థకు నష్టం వాటిల్లిందని ప్రస్తుత పాలక మండలి అభిప్రాయపడింది. ఈ వ్యవహారంపై పూర్తిస్థాయిలో సమీక్షించి, వాస్తవాలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని నిర్ణయించారు.

**విద్యుత్ బస్సులు, ఉద్యోగుల సమస్యలపై చర్చ**
రాష్ట్రంలో డీజిల్ బస్సుల స్థానంలో పూర్తిగా విద్యుత్ బస్సులను నడపాలని ప్రభుత్వం భావిస్తున్న నేపథ్యంలో, వాటి అమలు సాధ్యాసాధ్యాలపై బోర్డు చర్చించింది. విద్యుత్ బస్సుల నిర్వహణకు అవసరమైన ఉద్యోగ నియామకాలు, చార్జింగ్ స్టేషన్ల ఏర్పాటు వంటి అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లనున్నారు. మరోవైపు, ఆర్టీసీలో నిలిచిపోయిన కారుణ్య నియామకాలను వెంటనే చేపట్టాలని, 9 వేలకు పైగా ఉన్న ఖాళీలను భర్తీ చేయాలని ప్రభుత్వానికి సిఫారసు చేయాలని బోర్డు తీర్మానించింది. ఉద్యోగులకు విలీనానికి ముందున్న అపరిమిత వైద్య సదుపాయాన్ని పునరుద్ధరించాలని, ఇతర సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఉద్యోగ సంఘాలు చైర్మన్‌కు వినతిపత్రం అందజేశాయి.

**కొత్త డిపోలు, బస్టాండ్ల అభివృద్ధి**
ఈ సమావేశంలో పలు అభివృద్ధి ప్రతిపాదనలు కూడా చర్చకు వచ్చాయి. ఏలూరు జిల్లా చింతలపూడిలో కొత్త బస్ డిపోను నిర్మించాలని విజయవాడ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పల నాయుడు ప్రతిపాదించారు. ఇందుకు స్థానిక ఎమ్మెల్యే స్థలం కేటాయించడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. అలాగే, విజయవాడ నుంచి విశాఖపట్నం వెళ్లే అన్ని బస్సులు ఏలూరు కొత్త బస్టాండ్‌లోకి వచ్చి వెళ్లేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ ప్రతిపాదనలను బోర్డు సానుకూలంగా పరిశీలించింది.

# మమ్దానీ విజయం జీర్ణించుకోలేక పోతున్న ట్రంప్

## ప్రజలు ఫ్లోరిడాకు పారిపోవాల్సి వస్తుందని హెచ్చరిక





**న్యూయార్క్,,నవంబర్6ప్రజావినికిడి,**
న్యూయార్క్ మేయర్‌గా మమ్దానీ విజయం సాధించడాన్ని అధ్యక్షుడు ట్రంప్ జీర్ణించుకోలేక పోతున్నారు. ఎందుకంటే మమ్దానీ ఓటమికి శయశక్తుల కృషి చేశారు. న్యూయార్క్ నగరం కమ్యూనిస్ట్ క్యూబా, సోషలిస్ట్ వెనెజువెలా వలే మారుతుందని ట్రంప్ ఆందోళన వ్యక్తంచేశారు. 34 ఏళ్ల జోహ్రాన్ మమ్దానీ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ను సవాల్ చేసి మరీ విజయం సాధించాడు. విజయం అనంతరం మమ్దానీ చేసిన ప్రసంగం ఆవేశపూరితంగా ఉందని, ఈ కొత్త మేయర్ కమ్యూనిస్ట్ భావజాలం కలిగిన వ్యక్తి అని విమర్శించారు. ఈ నగర ప్రజలు ఫ్లోరిడాకు పారిపోవాల్సి వస్తుందని హెచ్చరించారు. 2024, నవంబర్ 5న ఏర్పడిన తన ప్రభుత్వం పునరుద్ధరించిందని చెప్పారు. ఇప్పుడు న్యూయార్క్‌లో ఆ సార్వభౌమత్వాన్ని కొద్దిమేర కోల్పోయామని అన్నారు. అయితే తాము దానిని జాగ్రత్తగా చూసుకుంటామని చెప్పారు. ఫ్లోరిడా రాష్ట్రంలోని మయామి నగరంలో నిర్వహించిన అమెరికా బిజినెస్ ఫోరంలో ట్రంప్ మాట్లాడారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను సవాలు చేసి మరీ 34 ఏళ్ల భారత సంతతి యువకుడు జోహ్రాన్ మమ్దానీ న్యూయార్క్ మేయర్‌గా విజయం సాధించారు. దీనిపై ట్రంప్ స్పందించారు. విజయం అనంతరం మమ్దానీ ఇచ్చిన ప్రసంగం ఆవేశపూరితంగా ఉందని వ్యాఖ్యానించారు. నవంబర్ 5, 2024న ఏర్పడిన ప్రభుత్వం సార్వభౌమత్వాన్ని పునరుద్ధరించిందని ట్రంప్ చెప్పుకొచ్చారు. అయితే ముందురోజు రాత్రి న్యూయార్క్‌లో ఆ సార్వభౌమత్వాన్ని కొద్దిమేర కోల్పోయాం. అయితే మేం దానిని జాగ్రత్తగా చూసుకుంటాం అని ఫ్లోరిడా రాష్ట్రంలోని మయామి నగరంలో అమెరికా బిజినెస్ ఫోరంలో ట్రంప్ మాట్లాడారు. ఇదిలాఉంటే.. మమ్దానీ విజయంలో అత్యంత కీలకమైన హామీ ఉచిత సిటీబస్సు ప్రయాణాలు. దీంతోపాటు నగరంలో అద్దెలను స్థిరీకరిస్తానని, యూనివర్సల్ చైల్డ్ స్కీమ్ అమలు, 2030 నాటికి కనీస వేతనాల పెంపు, కార్పొరేట్లు, సంపన్నులపై పన్ను పెంచి చిరుజీవుల జీవన వ్యయాలను తగ్గిస్తానని ప్రచారంలో పేర్కొని ఓటర్లను ఆకర్షించిన సంగతి తెలిసిందే. డెమోక్రాట్లు అమెరికాకు ఏం చేయాలని అనుకుంటున్నారో మీరు చూడాలనుకుంటే.. న్యూయార్క్ ఎన్నికల ఫలితాన్ని గమనించండి. అక్కడ ఆ పార్టీ కమ్యూనిస్ట్‌ను మేయర్‌గా ఎంచుకుంది. ఇక్కడి కమ్యూనిజం ప్రభావంతో పారిపోయే వారికి మయామి ఒక ఆశ్రయ స్థానంగా మారనుందని వ్యాఖ్యలు చేశారు. కాగా.. అమెరికా అధ్యక్షుడిగా రెండోసారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత జరిగిన తొలి ఎన్నికల్లోనే ట్రంప్‌నకు ప్రతికూల ఫలితాలు వచ్చాయి. ఆయన పార్టీకి చెందిన అభ్యర్థులను పలు రాష్ట్రాల ప్రజలు తిరస్కరించారు. ఇటీవల వర్జీనియా, న్యూజెర్సీల్లో నిర్వహించిన పోల్‌లోనూ దేశంలో నెలకొన్న తాజా పరిణామాలపై ప్రతి 10 మందిలో ఆరుగురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్లు తేలింది. కేవలం మూడులో ఒకవంతు మాత్రమే ప్రస్తుత పాలనపై సంతృప్తిగా ఉన్నామని చెప్పారు. ఈ ఎన్నికల ఫలితాలపై 'బిగ్ బ్యూటిఫుల్' బ్జడెట్ బిల్లు సహా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల తొలగింపు వంటి ట్రంప్ ప్రభుత్వ విధానాలు ప్రభావం చూపాయనే వాదన వినిపిస్తోంది.

# వైసిపి హయాంలో గంజాయి అడ్డాగా విశాఖ

**డ్రగ్స్‌తో పట్టుబడిన వైసిపి యువనేత కొండారెడ్డి -అతడిపై ఎందుకు చ ర్యలు తీసుకోలేదన్న పట్టాభి**



**అమరావతి,,నవంబర్6ప్రజావినికిడి,**
జగన్ హయాంలో విశాఖను డ్రగ్స్ అడ్డాగా మార్చారని వైసీపీపై స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ కీలక వ్యాఖ్యలు చేశారు. వైసీపీ హయాంలో గంజాయి కంటైనర్, పెద్ద ఎత్తున గంజాయి దొరికేవన్నారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. వైసీపీ నేతల అరాచకాలు ఆగడం లేదని... విశాఖలో వైసీపీ యువజన విభాగం అధ్యక్షుడు కొండా రెడ్డి డ్రగ్స్‌తో పట్టుబడ్డారని అన్నారు. వైసీపీ యువజన విభాగం డ్రగ్స్ ముఠాగా మారిందని.. రెడ్ హ్యాండెడ్‌గా కొండా రెడ్డి దొరికారంటూ వ్యాఖ్యలు చేశారు. కొండారెడ్డి దొరకగానే వైసీపీ నేతలు ఏవేవో మాట్లాడుతున్నారని విమర్శించారు. ఇప్పటి వరకు కొండారెడ్డిపై జగన్ ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. ఈ విషయంలో గుడివాడ అమర్నాథ్ కూడా స్పందించాలని డిమాండ్ చేశారు. వైసీపీ నేతలు రేవ్ పార్టీ చేసుకున్నట్లు సమాచారం వచ్చిందని... విచారణ జరిపిస్తామని అన్నారు. వైసీపీ నేతలు యువతకు డ్రగ్స్ సరఫరా చేసి.. రప్పా రప్పా రాజకీయాలు చేయాలని అనుకుంటారా అంటూ ్ర÷ర్ అయ్యారు. డ్రగ్స్‌పై కూటమి ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని.. ఉక్కు పాదం మోపుతామని హెచ్చరించారు. విశాఖలో కానీ, ఎక్కడైనా సరే.. ఎవరైనా డ్రగ్స్ సరఫరా చేస్తే కఠిన చర్యలు తప్పవని వార్నింగ్ ఇచ్చారు.

విశాఖకు గూగుల్ డేటా సెంటర్ వచ్చిందంటే అంతా చంద్రబాబు కృషి వలనే అని అన్నారు. డేటాకి మైండ్ అప్లై చేస్తే... ఏఐ అని జగన్ అంటారా ? ఆయన ఏం మాట్లాడుతున్నారో ఆయనకే తెలియట్లేదు అంటూ ఎద్దేవా చేశారు. మొదట గూగుల్ సెంటర్‌ను వైసీపీ నేతలు వ్యతిరేకించారని.. అందరూ ఉమ్మి వేస్తే ఇప్పుడు సమర్థిస్తున్నారని పట్టాభి వ్యాఖ్యలు చేశారు. పెట్టుబడులు పెట్టడానికి పారిశ్రామిక వేత్తలు విశాఖకు వస్తున్నారని పట్టాభి అన్నారు. విశాఖలో 14, 15 తేదీల్లో సీఐఐ భాగస్వామ్య సదస్సు ఏర్పాట్లను సమీక్షించామని తెలిపారు. ఈ సమ్మిట్‌ను విజయవంతం చేయడానికి జీవీఎంసీ అద్భుతంగా పనిచేస్తోందని.. మేయర్ పీలా శ్రీనివాసరావును అభినందిస్తున్నామన్నారు. అంతర్జాతీయ స్థాయిలో ఈ సదస్సును నిర్వహిస్తున్నామని.. మూడు వేల మందికిపైగా ప్రతినిధులు వస్తారని చెప్పారు. పది లక్షల కోట్ల ఒప్పందాలు జరుగుతాయని.. ఏడున్నర లక్షల ఉద్యోగాలు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. ఈ సదస్సు ద్వారా జోరో వేస్ట్ కాన్సెప్ట్‌కు శ్రీకారం చుట్టబోతున్నట్లు తెలిపారు. ఈ సదస్సులో ఎక్కడా ఎ÷-లాస్టిక్ లేకుండా చూస్తున్నామని.. క్లే బాటిల్స్‌ను ఉపయోగిస్తున్నామని కొమ్మారెడ్డి పట్టాభి వెల్లడించారు.

# చీమల ఫోబియాతో మహిళ ఆత్మహత్య





**సంగారెడ్డి, ,నవంబర్6ప్రజావినికిడి,** అనేక మంది అనేక రకాల వ్యాధులతో, మానసిక ఇబ్బందులతో చనిపోతుంటారు. ఆరోగ్యం బాగాలేక, లైఫ్ ఫెయిల్యూర్ కావడం, డిప్రెషన్, లోన్ల ఒత్తిడి వంటి కారణాలతో ఆత్మహత్యకు పాల్పడుతున్నారు. కానీ ఇందుకు భిన్నంగా తాజాగా జరిగిన ఓ ఘటన తీవ్రంగా కలిచివేస్తోంది. ఎలాంటి ఆరోగ్య సమస్యలు, ఫైనాన్సియల్ సమస్యలు, లైఫ్ ఫెయిల్యూర్ వంటి సమస్యలు లేకపోయినా ఆమె చనిపోయింది. ఆమె ఆత్మహత్య చేసుకోవడానికి ముందు రాసిన సూసైడ్ నోట్ ఒక్కసారిగా షాక్ కు గురి చేస్తోంది. ఇలా కూడా చనిపోతారా? వామ్మో అంటూ ఈ విషయం తెలుసుకున్నవారు ఆశ్చర్యానికి గురవుతున్నారు.సంగారెడ్డిలో జరిగిన ఈ ఘటన తీవ్రంగా కలచివేస్తోంది.ఓ మహిళ అనూహ్యంగా మరణించిన ఘటన సంగారెడ్డి జిల్లాలో జరిగింది. చీమల ఫోబియాతో ఓ గృహిణి ఆత్మహత్య చేసుకుంది. అమీన్ పూర్ మున్సిపాలిటీలోని శర్వా హోమ్స్ లో మనీషా ఉరి వేసుకొని సూసైడ్ చేసుకుంది. చీమల ఫోబియాతో తాను చనిపోతున్నానని, తన కూతురు జాగ్రత్త అంటూ సూసైడ్ నోట్‌లో పేర్కొంది. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. చీమల ఫోబియాతో మహిళా చనిపోవడంపై గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గృహిణి మరణించడంతో ఆ గ్రామంలో విషాదం నెలకొంది.

# పత్తి రైతులను వెంటనే ఆదుకోండి

## కొనుగోళ్లలో ప్రత్యేక దృష్టి పెట్టాలి

## కేంద్రమంత్రికి లేఖ రాసిన అచ్చన్నాయుడు




**అమరావతి,నవంబర్6ప్రజావినికిడి,**
రాష్ట్రంలో పత్తి రైతుల సమస్యలపై కేంద్ర టెక్స్‌టైల్స్ మంత్రి గిరిరాజ్ సింగ్‌కు మంత్రి అచ్చెన్నాయుడు లేఖ రాశారు. మొంథా తుఫాను ప్రభావంతో పత్తి పంట తీవ్రంగా దెబ్బతిందని, రైతులు కనీస మద్దతు ధర కంటే తక్కువ ధరలకు పత్తి అమ్ముకోవాల్సి వస్తోందని లేఖలో వెల్లడించారు. రాష్ట్రంలో 2025-26 ఖరీఫ్ సీజన్‌లో 4.56 లక్షల హెక్టార్లలో పత్తి సాగు, 8 లక్ష మెట్రిక్ టన్నుల ఉత్పత్తి అంచనా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే సీఎం ఏపీపీ, ఆధార్ ఆధారిత ।-పంట వ్యవస్థ ద్వారా పత్తి కొనుగోళ్లు డిజిటల్ విధానంలో నిర్వహిస్తోందని తెలిపారు. కేంద్రం ప్రవేశపెట్టిన కపాస్ కిసాన్ యాప్‌ను రాష్ట్ర అనుసంధానం చేసిన తర్వాత సాంకేతిక సమస్యలు తలెత్తి రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని లేఖలో వివరించారు. రైతుల వివరాలు రియల్ టైమ్‌లో సమన్వయం అయ్యేలా చేయాలని కోరారు. రైతులు సమీప జిల్లాలోని జిన్నింగ్ మిల్లులలో పత్తి విక్రయించుకునేలా మ్యాపింగ్ చేయాలని అన్నారు. రైతులు దూరప్రాంతాలకు వెళ్లకుండా ఎల్ 1, ఎల్ 2, ఎల్ 3 జిన్నింగ్ మిల్లులను ఒకేసారి ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని వినతి చేశారు. గుంటూరులో ప్రత్యేక సాంకేతిక సిబ్బందిని నియమించాలని కోరారు. వర్షానికి తడిసిన లేదా రంగు మారిన పత్తిని తగిన ధరకు కొనుగోలు చేయాలన్నారు. సహజ విపత్తుతో నష్టపోయిన రైతులను ఆదుకోవడంలో కేంద్రం తక్షణ సహకారం అందించాలని మంత్రి అచ్చెన్నాయుడు లేఖలో విజ్ఞప్తి చేశారు.

# ఏపీలో తగ్గనున్న విద్యుత్ భారం..

## ఈ నెల నుంచే కరెంట్ బిల్లుల తగ్గింపు

**అమరావతి, నవంబర్6ప్రజావినికిడి,**



రాష్ట్రంలోని విద్యుత్ వినియోగదారులకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఈ నెల నుంచి కరెంట్ బిల్లులు తగ్గేలా చర్యలు తీసుకుంటున్నామని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో విధించిన అధిక ఛార్జీల భారాన్ని తొలగిస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు.అనకాపల్లి జిల్లా మాడుగుల నియోజకవర్గంలోని చౌడువాడ, కింతలి గ్రామాల్లో బుధవారం నూతనంగా నిర్మించిన విద్యుత్ ఉపకేంద్రాలను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వం ఎఫ్‌పీపీ (ఇంధన, విద్యుత్ కొనుగోలు సర్దుబాటు) ఛార్జీల రూపంలో యూనిట్‌కు 40 పైసలు అధికంగా వసూలు చేసి పేద, మధ్యతరగతి ప్రజలను ఇబ్బందులకు గురిచేసిందని విమర్శించారు. ప్రస్తుతం ఆ ఛార్జీని 13 పైసలకు తగ్గిస్తున్నామని, దీనివల్ల వినియోగదారులకు ఆర్థికంగా ఉపశమనం కలుగుతుందని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ మౌలిక సదుపాయాలను బలోపేతం చేస్తున్నామని మంత్రి తెలిపారు. ఇందులో భాగంగా 11 జిల్లాల్లో రూ. 250 కోట్ల వ్యయంతో 69 కొత్త విద్యుత్ ఉపకేంద్రాలను నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. దీంతోపాటు, రాష్ట్రంలోని 20 వేల ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారుల ఇళ్లపై ఉచితంగా సౌరవిద్యుత్తు యూనిట్లను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో భాగంగా ఇటీవల విద్యుదాఘాతానికి గురై మరణించిన ఇద్దరు కుటుంబ సభ్యులకు మంత్రి గొట్టిపాటి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారికి ప్రభుత్వం తరఫున రూ. 5 లక్షల చొప్పున ఆర్థిక సహాయానికి సంబంధించిన చెక్కులను అందజేశారు.

# ఈనెల 21న తిరుమలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

**అమరావతి, నవంబర్6ప్రజావినికిడి,**
భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తిరుమల శ్రీవెంకటేశ్వర స్వామివారిని దర్శించుకోనున్నారు. ఈ నెల 21న ఆమె స్వామివారి సేవలో పాల్గొంటారు. రెండు రోజుల పర్యటన నిమిత్తం ఆమె తిరుపతికి రానున్నారు.పర్యటనలో భాగంగా ఈ నెల 20న రాష్ట్రపతి ముందుగా తిరుచానూరులోని శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకుంటారు. అనంతరం అక్కడి నుంచి తిరుమలకు చేరుకుంటారు. మరుసటి రోజు ఆలయ సంప్రదాయాన్ని అనుసరించి మొదట శ్రీ వరాహస్వామి వారిని, ఆ తర్వాత శ్రీవారిని దర్శించుకుంటారు.రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు ఏర్పాట్లపై దృష్టి సారించారు. ఈ మేరకు గురువారం తిరుమలలోని పద్మావతి విశ్రాంతి భవనంలోని సమావేశ మందిరంలో ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు.టీటీడీ అదనపు ఈవో సి.హెచ్. వెంకయ్య చౌదరి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సీవీఎస్వో మురళీకృష్ణతో పాటు ఇతర విభాగాధిపతులు పాల్గొన్నారు. రాష్ట్రపతి పర్యటన సందర్భంగా భద్రత, వసతి, దర్శన ఏర్పాట్లపై వారు చర్చించారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అధికారులకు అదనపు ఈవో సూచించారు.

# ఆసీస్‌ను చిత్తు చేసిన టీమిండియా



**నాలుగో టీ20లో సూపర్ విక్టరీ**

**48 పరుగుల తేడాతో విజయం**

**అద్భుతంగా రాణించిన భారత బౌలర్లు**

**5 మ్యాచ్‌ల సిరీస్‌లో 2-1తో భారత్ ఆధిక్యం**

**మూడు వికెట్లతో రాణించిన వాషింగ్టన్ సుందర్**


క్వీన్స్‌ల్యాండ్‌లోని కరారా ఓవల్ వేదికగా ఆస్ట్రేలియాతో జరిగిన నాలుగో టీ20 మ్యాచ్‌లో భారత్ 48 పరుగుల తేడాతో విజయం సాధించింది. తద్వారా ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో 2-1 ఆధిక్యంలోకి దూసుకుపోయింది. 168 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఆస్ట్రేలియా 18.2 ఓవర్లలో 119 పరుగులకు ఆలౌటైంది. ఆసీస్ బ్యాటర్లలో మిచెల్ మార్ష్ (30-24 బంతుల్లో 4 ఫోర్లు), మాథ్యూ షార్ట్ (25-9 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్సర్లు)లు రాణించారు. జోష్ ఇంగ్లిష్ (12), టిమ్ డేవిడ్ (14), జోష్ ఫిలిప్ (10), గ్లెన్ మాక్స్‌వెల్ (2)లు విఫలం అయ్యారు. భారత బౌలర్లలో వాషింగ్టన్ సుందర్ మూడు వికెట్లు పడగొట్టాడు. అక్షర్ పటేల్, శివమ్ దూబెలు చెరో రెండు వికెట్లు తీశారు. వరుణ్ చక్రవర్తి, అర్ష్‌దీప్ సింగ్, జస్‌ప్రీత్ బుమ్రా లు తలా ఓ వికెట్ పడగొట్టారు. అంతక ముందు ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 167 పరుగులు చేసింది. భారత బ్యాటర్లలో శుభ్‌మన్ గిల్ (46-39 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్స్) కొంచెంలో హాఫ్ సెంచరీని చేజార్చుకున్నాడు. అభిషేక్ శర్మ (28-21 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్), శివమ్ దూబె (22-18 బంతుల్లో 1 ఫోర్, 1 సిక్స్), సూర్యకుమార్ యాదవ్ (20-10 బంతుల్లో 2 సిక్సర్లు) పర్వాలేదనిపించారు. ఇక చివరిలో అక్షర్ పటేల్ (21 నాటౌట్‌బీ 11 బంతుల్లో 1 ఫోర్, 1 సిక్స్) ధాటిగా ఆడాడు. జితేశ్ శర్మ (3), తిలక్ వర్మ (5)లు విఫలం అయ్యారు. ఆసీస్ బౌలర్లలో ఆడమ్ జంపా, నాథన్ ఎల్లిస్‌లు చెరో మూడు వికెట్లు తీశారు. జేవియర్ బార్ట్‌లెట్, మార్కస్ స్టోయినిస్ తలా ఓ వికెట్ సాధించారు. భారత బ్యాటర్లు తడబడ్డారు. వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్(39 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 46) జిడ్డు బ్యాటింగ్‌తో విసిగించడంతో టీమిండియా 168 పరుగుల సాధారణ లక్ష్యం నమోదు చేసింది. నాథన్ ఎల్లిస్(3/21), ఆడమ్ జంపా(3/45) మూడేసి వికెట్లతో భారత పతనాన్ని శాసించారు. దాంతో ముందుగా బ్యాటింగ్ చేసిన టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 167 పరుగులే చేసింది.అభిషేక్ శర్మ(21 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 28), శివమ్ దూబే(18 బంతుల్లో ఫోర్, సిక్స్‌తో 23), సూర్యకుమార్ యాదవ్(10 బంతుల్లో 2 సిక్స్‌లతో 20) దూకుడుగా ఆడే క్రమంలో వికెట్లు పారేసుకున్నారు. చివర్లో అక్షర్ పటేల్(11 బంతుల్లో ఫోర్, సిక్స్‌తో 21 నాటౌట్) మెరుపులు మెరిపించడంతో భారత్ 160 పరుగుల మార్క్ ధాటింది. ఆస్ట్రేలియా బౌలర్లలో నాథన్ ఎల్లిస్, ఆడమ్ జంపా మూడేసి వికెట్లు తీయగా.. గ్జేవియర్ బార్ట్‌లెట్, మార్కస్ స్టోయినిస్ చెరో



వికెట్ పడగొట్టారు.టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత జట్టుకు మెరుగైన ఆరంభమే దక్కింది. కానీ తొలి ఓవర్‌లోనే అభిషేక్ శర్మ ఇచ్చిన సునాయస క్యాచ్‌ను గ్జేవియర్ బార్ట్‌లెట్ నేలపాలు చేశాడు. ఈ అవకాశంతో అతను దూకుడుగా ఆడే ప్రయత్నం చేశాడు. కానీ ఆసీస్ బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో అభిషేక్ తనదైన శైలిలో పరుగులు రాబట్టలేకపోయాడు. మరోవైపు పేలవ ఫామ్ ఒత్తిడితో శుభ్‌మన్ గిల్ ఆచితూచి ఆడాడు. దాంతో పవర్ ప్లేలో భారత్ 49 పరుగులే చేసింది. ఆడమ్ జంపా బౌలింగ్‌లో భారీ సిక్సర్ బాదిన అభిషేక్ శర్మ అదే ఓవర్‌లో క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. దాంతో తొలి వికెట్‌కు నమోదైన 56 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. బ్యాటింగ్ అవకాశం ఇవ్వాలని శివమ్ దూబేను ఫస్ట్ డౌన్‌లో పంపించగా అతను జాగ్రత్తగా ఆడాడు. క్రీజులో సెట్ అయిన శుభ్‌మన్ గిల్ కూడా ఆచితూచి ఆడటంతో పరుగుల వేగం తగ్గింది. దాంతో ఒత్తిడికి గురైన శివమ్ దూబే ఎదురు దాడికి దిగాడు. ఆడమ్ జంపా బౌలింగ్‌లో భారీ సిక్సర్ బాది జోరు కనబర్చినప్పటికీ.. అతన్ని నాథన్ ఎల్లిస్ క్లీన్ బౌల్డ్ చేశాడు. కెప్టెన్ సూర్య వచ్చిరావడంతో జంపా బౌలింగ్‌లో వరుసగా రెండు భారీ సిక్స్‌లు బాదాడు. అప్పటి వరకు నిదానంగా ఆడిన శుభ్‌మన్ గిల్ కూడా భారీ సిక్సర్ బాది హాఫ్ సెంచరీకి చేరువయ్యాడు. కానీ నాథన్ ఎల్లిస్ క్లీన్ బౌల్డ్ చేశాడు. 39 బంతులాడిన గిల్.. 46 పరుగులే చేశాడు. అతని స్లో బ్యాటింగ్ ఇతర బ్యాటర్లపై ప్రభావం చూపింది. తిలక్ వర్మ (5), జితేశ్ శర్మ(6) అంచనాలు అందుకోకపోగా.. వాషింగ్టన్ సుందర్(12), అర్ష్‌దీప్ సింగ్(0) తీవ్రంగా నిరాశపర్చారు. వరుణ్ చక్రవర్తీ సాయంతో అక్షర్ పటేల్(21 నాటౌట్) దూకుడుగా ఆడి పోరాడే లక్ష్యాన్ని అందించాడు. శుభ్‌మన్ గిల్ కాస్త వేగంగా ఆడి ఉంటే టీమిండియా మరో 10-20 పరుగులు అదనంగా చేసి ఉండేది.

# ధోనికి ఇప్పుడే రిటైర్‌మెంట్ అయ్యే ఉద్దేశం లేదు

**• సీఎస్‌కే సీఈఓ కాశి విశ్వనాథన్ వెల్లడి**



ఎంఎస్ ధోనీ ఫ్యాన్స్‌కు అదిరిపోయే గుడ్‌న్యూస్ ఇది. వచ్చే ఏడాది ఐపీఎల్‌లో ఆడతాడా.. లేదా.. అని ఫ్యాన్స్ టెన్షన్ పడుతున్న నేపథ్యంలో సీఎస్‌కే సీఈఓ కాశి విశ్వనాథన్ సూపర్ న్యూస్ చెప్పారు. ధోనికి ఇప్పుడే రిటైర్‌మెంట్ అయ్యే ఉద్దేశం లేదని క్లారిటీ ఇచ్చేశారు. ఈ విషయం గురించి తాను కూడా ధోనీతో మాట్లాడతానని తెలిపారు. ఈ సీజన్‌లో రుతురాజ్ గైక్వాడ్ గాయంతో తప్పుకోగా.. ఎంఎస్ ధోనీ మరోసారి నాయకత్వ బాధ్యతలు చేపట్టిన విషయం తెలిసిందే. అయితే ఐపీఎల్ చరిత్రలో తొలిసారి చెన్నై సూపర్ కింగ్స్ లీగ్ దశలో చివరి స్థానంలో నిలిచింది. దీంతో ధోని ఐపీఎల్‌కు గుడ్ బై చెబుతాడేమో అని ఫ్యాన్స్ కంగారు పడుతున్న వేళ రిటైర్‌మెంట్‌పై క్లారిటీ రావడం శుభపరిణామం. ధోని కెప్టెన్సీలో చెన్నై సూపర్ కింగ్స్ 2010, 2011, 2018, 2021, 2023 సీజన్స్‌లో విజేతగా నిలిచింది. అత్యధిక టైటిల్స్ నెగ్గిన కెప్టెన్‌గా రోహిత్ శర్మతో ధోనీ సమంగా ఉన్నాడు. రిటైర్‌మెంట్‌పై కూడా ఇటీవల ధోని ఇటీవల స్పందించాడు. ఐపీఎల్‌కు ఇంకా 4-5 నెలలు సమయం ఉందని.. తాను ఆగిపోయానని చెప్పడం లేదన్నాడు. ఆలోచించడానికి టైమ్ ఉందని.. తరువాత నిర్ణయం తీసుకుంటానని చెప్పాడు. ప్రతి ఏడాది బాడీ ఫిట్‌గా ఉంచేందుకు శాతం ఎక్కువగా కృషి చేయాల్సి ఉంటుందని అన్నాడు. ప్రస్తుతం ఐపీఎల్ ఆడుతున్న వారిలో ధోనీ (44)దే ఎక్కువ వయసు. ఐపీఎల్‌లో 100 మ్యాచ్‌లు గెలిచిన ఏకైక కెప్టెన్‌గా ధోనీ ఉన్నాడు. ధోనీ నాయకత్వంలో చెన్నై చివరిసారిగా 2023లో ఛాంపియన్‌గా నిలిచింది. ధోనీ కెప్టెన్సీలో సీఎస్‌కే 136 మ్యాచ్‌ల్లో విజయం సాధించగా.. 97 మ్యాచ్‌లలో ఓడిపోయింది. ఐపీఎల్‌లో అత్యధిక మ్యాచ్‌లు ఆడిన ఆటగాళ్లలో ధోనీ అగ్రస్థానంలో ఉన్నాడు. ఇప్పటివరకు 278 మ్యాచ్‌లు ఆడాడు. 38.30 సగటుతో 5439 పరుగులు చేశాడు. ఇందులో 24 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. 47 స్టంపింగ్‌లు, 154 క్యాచ్‌లు తీసుకున్నాడు.

# సురేశ్ రైనా, శిఖర్ ధావన్ ఆస్తులను అటాచ్ చేసిన ఈడీ

ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ కేసు నేపథ్యంలో భారత మాజీ క్రికెటర్లు సురేశ్ రైనా, శిఖర్ ధావన్ ఆస్తులను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ)అటాచ్ చేసింది. మొత్తం రూ.11.14 కోట్ల విలువైన ఆస్తులను ఈడీ అటాచ్ చేసింది. ఇటీవల ఇదే కేసులో రైనా, ధావన్ ఈడీ విచారణకు హాజరయ్యారు. ఈ ఇద్దరు ఆటగాళు '1%ఇదీవ్%' అనే ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరించారు. ఈ అక్రమ బెట్టింగ్ యాప్‌లు అనేకమందిని లూటీ చేసినట్లు దర్యాప్తు సంస్థ విచారణలో తేలింది. పెట్టుబడిదారులు మోసం చేసి రూ.కోట్లు పన్నులు ఎగవేసినట్లు వెల్లడైంది. అందుకే గతంలోనే ఈ ఇద్దరికీ ఆడీ సమన్లు జారీ చేసి, విచారించింది. తాజాగా ఈ ఇద్దరికి చెందిన రూ.11.14 కోట్ల విలువైన ఆస్తులను అటాచ్ చేసింది.



అక్రమ బెట్టింగ్ యాప్ 1%ఇదీవ్%కు ధావన్ ప్రమోషన్స్ చేస్తూనే భాగస్వామిగా ఉన్నాడని ఈడీ అనుమానిస్తోంది. ఈ బెట్టింగ్ యాప్‌తో ధావన్‌కు ఏం సంబంధం అనే కోణంలో విచారణ చేపట్టింది. ఇందులో భాగంగానే గత సెప్టెంబర్‌లో ఈడీ విచారించి, వాంగ్మూలాన్ని రికార్డ్ చేసింది. అటు బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేశాడన్న అభియోగాలపై రైనాను కూడా ఇప్పటికే 8 గంటలకు పైగా విచారించింది. అతడికి కూడా బెట్టింగ్ యాప్స్‌లో షేర్ ఉందా అనే కోణంలో దర్యాప్తు కొనసాగుతోంది. గత 18ఏళ్లుగా ఈ కంపెనీ బెట్టింగ్ కార్యకలాపాలు నిర్వహిస్తోంది. వివిధ స్పోర్ట్స్ ఈవెంట్లపై బెట్టింగ్ వేస్తే భారీ మొత్తం గెలుచుకోవచ్చని ఆశ చూపిస్తోంది. ఈ ఆటగాళ్ల నుంచి యాప్‌కు సంబంధించిన లావాదేవీలు, ఆర్థిక కార్యకలాపాల గురించి ఈడీ సమాచారాన్ని సేకరించింది. ప్రస్తుతానికైతే ఈ ఇద్దరూ ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. అయితే 70 భాషల్లో ఈ యాప్ ఉండడం గమనార్హం. అయితే ప్రస్తుతం ఈడీ దర్యాప్తు ప్రారంభ దశలో ఉంది. ఈ అక్రమ యాప్ ప్రమోషన్‌లో లేదా మరేదైనా విధంగానైనా ఆటగాళ్ల పేర్లు లేదా ఫొటోలను ఉపయోగించారా అనే దానిపై ఏజెన్సీ దృష్టి పెట్టింది. వీళ్లతోపాటు ఇదే కేసు విషయంలో యువీ, ఊతప్పకు కూడా ఈడీ నోటీసులిచ్చింది.

# డబ్ల్యూపీఎల్ 2026 రిటెన్షన్ లిస్ట్ విడుదల..




మహిళల ప్రీమియర్ లీగ్ 2026 సీజన్‌కు సంబంధించిన రిటెన్షన్ లిస్ట్ విడుదలైంది. నవంబర్ 6, గురువారం రిటెన్షన్ గడువు ముగియడంతో అన్ని ఫ్రాంఛైజీలు తాము అట్టిపెట్టుకున్న, విడుదల చేసిన ఆటగాళ్ల వివరాలను ప్రకటించాయి. ఈసారి రిటెన్షన్స్‌లో కొన్ని సంచలన నిర్ణయాలు తీసుకున్నారు. ముఖ్యంగా ఇటీవలి మహిళల ప్రపంచకప్‌లో ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్‌గా నిలిచిన దీప్తి శర్మతో పాటు, ఢిల్లీ క్యాపిటల్స్ మాజీ కెప్టెన్ మెగ్ లానింగ్ను కూడా వారి వారి జట్లు విడుదల చేయడం అందరినీ ఆశ్చర్యపరిచింది. డబ్ల్యూపీఎల్ 2026 మెగా వేలం ఈ నెలాఖరు (నవంబర్ 27)లో జరగనుంది. ఈ సందర్భంగా ఏ జట్టు ఎంత మందిని రిటైన్ చేసుకుంది, విడుదలైన స్టార్ ప్లేయర్‌ల వివరాలు చూద్దాం. మహిళల ప్రీమియర్ లీగ్ 2026 కోసం రిటెన్షన్ గడువు ముగిసింది. ఈసారి గరిష్టంగా ఐదుగురు ఆటగాళ్లను అట్టిపెట్టుకునే అవకాశం ఉన్నప్పటికీ, ఫ్రాంఛైజీలు కొన్ని అనూహ్య నిర్ణయాలు తీసుకున్నాయి. ప్రపంచకప్‌లో ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్‌గా నిలిచిన దీప్తి శర్మతో పాటు, సౌతాఫ్రికాను ఫైనల్ వరకు తీసుకెళ్లిన లారా వోల్వార్ట్, ఢిల్లీ క్యాపిటల్స్‌ను ఫైనల్‌కు చేర్చిన కెప్టెన్ మెగ్ లానింగ్‌లను వారి జట్లు విడుదల చేయడం గమనార్హం. ముంబై ఇండియన్స్, ఢిల్లీ క్యాపిటల్స్ జట్లు గరిష్టంగా ఐదుగురు ఆటగాళ్ల చొప్పున రిటైన్ చేసుకున్నాయి. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు నలుగురు ఆటగాళ్లను, గుజరాత్ జెయింట్స్ ఇద్దరు ఆటగాళ్లను రిటైన్ చేసుకోగా, యూపీ వారియర్స్ కేవలం ఒక్కే ఒక్క ప్లేయర్‌ను మాత్రమే అట్టిపెట్టుకుంది. ఫ్రాంఛైజీలు అట్టిపెట్టుకున్న ఆటగాళు, వారికి కేటాయించిన సొమ్ము వివరాలు తెలుసుకుందాం. ముంబై ఇండియన్స్ టీమ్ కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ (రూ.2.5 కోట్లు), హీలీ మాథ్యూస్ (రూ.1.75 కోట్లు), నట్-సైవర్ బ్రంట్ (రూ.3.5 కోట్లు)తో సహా ఐదుగురిని రిటైన్ చేసుకుంది. ఇక్కడ గమనించదగ్గ విషయం ఏమిటంటే, ప్రపంచకప్ అందించిన కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ కంటే ఇంగ్లాండ్ క్రికెటర్ నట్ సైవర్-బ్రంట్‌కే ఎక్కువ ధర కేటాయించారు. మెగ్ లానింగ్‌ను రిలీజ్ చేసిన ఢిల్లీ.. ఎనాబెల్ సదర్లాండ్, మారిజన్నె కాప్, జెమిమా రోడ్రిగ్స్, షెఫాలీ వర్మ, నిక్కీ ప్రసాద్ లను రిటైన్ చేసుకుంది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు స్మృతి మంధాన (రూ.3.5 కోట్లు), ఎలిస్ పెర్రీ (రూ.2 కోట్లు), రిచా ఘోష్, శ్రేయాంక పాటిల్ లను అట్టిపెట్టుకుంది. ఈ మెగా వేలం ప్రక్రియ నవంబర్ 27, 2025న నిర్వహించనున్నట్లు సమాచారం. జట్లకు ఆర్టీఎం కార్డుల విషయంలో పెద్ద తేడాలు ఉన్నాయి. ఆర్టీఎం కార్డులు ఏ జట్టుకు అందుబాటులో లేవు. గతంలో ఉన్న నియమం ప్రకారం.. యూపీ వారియర్స్ 4 ఆర్టీఎం కార్డులతో, గుజరాత్ జెయింట్స్ 3 ఆర్టీఎం కార్డులతో, ఆర్‌సీబీ 1 ఆర్టీఎం కార్డుతో వేలంలోకి దిగనున్నాయి. ఎంఐ, డీసీలకు మాత్రం ఎలాంటి ఆర్టీఎం కార్డులు అందుబాటులో లేవు. డబ్ల్యూపీఎల్ చరిత్రలో మొదటిసారి ముంబై ఇండియన్స్, రెండోసారి రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, మూడోసారి (2025) మళ్లీ ముంబై ఇండియన్స్ టైటిల్ గెలిచాయి.

# నలుగురు ఆటగాళ్లను వదులుకోనున్న చెన్నై




ఇండియన్ ప్రీమియర్ లీగ్ తదుపరి సీజన్ ప్రారంభానికి ముందు డిసెంబర్‌లో వేలం జరగనుంది. దీని కోసం అన్ని ఫ్రాంచైజీలు తమ విడుదల, రిటైన్ చేసిన ఆటగాళ్ల జాబితాను నవంబర్ 15 నాటికి బోర్డుకు సమర్పించాలి. తన కెప్టెన్సీలో చెన్నై సూపర్ కింగ్స్ ని 5 సార్లు ఛాంపియన్‌గా నిలిపిన ధోని వచ్చే సీజన్‌లో ఆడటం దాదాపు ఖాయం. వేలంలో తమ పర్సు విలువను పెంచుకోవడానికి ఏ 4 మంది ఆటగాళ్లను విడుదల చేయవచ్చో తెలుసుకోండి. వచ్చే ఏడాది ఐపీఎల్ 19వ సీజన్ జరగనుంది. దీనికి ముందు డిసెంబర్ మధ్యలో (రెండవ లేదా మూడో వారంలో) ఐపీఎల్ వేలం జరగవచ్చు. ఇది భారతదేశం వెలుపల యూఏఈలో నిర్వహించాలని యోచిస్తున్నారు. అన్ని ఫ్రాంచైజీలకు నవంబర్ 15న తమ రిటైన్, విడుదల చేసిన ఆటగాళ్ల జాబితాను సమర్పించడానికి చివరి తేదీ. ఇక్కడ మనం చెన్నై సూపర్ కింగ్స్ జట్టు గురించి మాత్రమే మాట్లాడుతున్నాము, ఈ ఫ్రాంచైజీ ఏ 4 మంది ఆటగాళ్లను విడుదల చేయవచ్చు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# మళ్లీ దైవశక్తికీ .. దుష్టశక్తికి మధ్య ఫైట్!

ఈ మధ్య కాలంలో అతీంద్రియ శక్తులకు సంబంధించిన కథలు తెరపైకి వస్తున్నాయి. కథ ఏదైనా అది ఎక్కడో ఒక చోట దైవశక్తితో .. దుష్టశక్తితో ముడిపడి కనిపిస్తోంది. ప్రస్తుత కాలంలో జరిగే ఈ కథలకు, పురాణ సంబంధమైన సంఘటనలు తోడవుతున్నాయి. ఈ నేపథ్యంలో తెరపై చోటుచేసుకునే వీఎఫ్ ఎక్స్ ను ఆడియన్స్ ఒక రేంజ్ లో ఎంజాయ్ చేస్తున్నారు. ఈ తరహా కంటెంట్ తోనే ఇప్పుడు చాలా ప్రాజెక్టులు సెట్స్ పై ఉన్నాయి. వాటిలో ఒకటైన 'జటాధర' రేపు ప్రేక్షకుల ముందుకు వస్తోంది. సుధీర్ బాబు హీరోగా రూపొందిన ఈ సినిమాకి. వెంకటేశ్ కల్యాణ్ – అభిషేక్ జైస్వాల్ దర్శకత్వం వహించారు. టైటిల్ తోనే అందరిలో ఆసక్తిని రేకెత్తించిన సినిమా ఇది. అలాగే సుధీర్ బాబు లుక్ కూడా మంచి మార్కులను కొట్టేసింది. ఈ నేపథ్యంలో వదిలిన టైటిల్ .. కంటెంట్ పై కుతూహలాన్ని పెంచింది. ఇక చాలాకాలం తరువాత శిల్పా శిరోద్కర్ ఈ సినిమాలో ఒక ముఖ్యమైన పాత్రను చేయడం, ధన పిశాచిగా సోనాక్షి సిన్హా కనిపించడం ప్రత్యేకతను సంతరించుకుంది. లంకెల బిందెలు .. వాటికి కాపలాగా ధనపిశాచి ఉండటం, ఆ ధనం జోలికి అది ఎవరినీ రానీయకపోవడం వంటి జానపద కథలు మనం చిన్నప్పుడు చదువుకున్నాం. అలాంటి ఒక జానపద కథకి పురాణ సంబంధమైన నేపథ్యాన్ని జోడించి అల్లుకున్న కథ ఇది. అటు దుష్టశక్తికి .. ఇటు దైవశక్తికి మధ్య కథానాయకుడి సాహసాలు హైలైట్ గా నిలవనున్నాయి. ఈ సినిమాతో సుధీర్ బాబు హిట్ కొడతాడేమో చూడాలి మరి.




# గురుశిష్యుల మధ్య ఇగో వార్.. ఆసక్తికరంగా 'కాంత' ట్రైలర్

మలయాళ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న పీరియడ్ డ్రామా 'కాంత'. సెల్వమణి సెల్వరాజ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంపై మొదటి నుంచి మంచి అంచనాలున్నాయి. తాజాగా మేకర్స్ ఈ సినిమా ట్రైలర్‌ను విడుదల చేయడంతో ఆ అంచనాలు మరింత పెరిగాయి. "కాంత ప్రపంచం ఈరోజు ఆవిష్కృతమవుతోంది" అంటూ దుల్కర్ సల్మాన్ స్వయంగా తన సోషల్ మీడియా ఖాతాలలో ట్రైలర్‌ను పంచుకున్నారు.
విడుదలైన ట్రైలర్ సినిమాపై తీవ్రమైన ఆసక్తిని రేపుతోంది. కథ మొత్తం ఓ సూపర్‌స్టార్ టి.కె. మహాదేవన్ (దుల్కర్ సల్మాన్), అతడిని తీర్చిదిద్దిన గురువు, దర్శకుడు అయ్య (సముద్రఖని) మధ్య సాగే అహంకారాల పోరు చుట్టూ తిరుగుతుందని స్పష్టమవుతోంది. "నిన్ను హీరోగా నిర్మాతలు అంగీకరించేలా చేశాను" అని అయ్య చెప్పడంతో మహాదేవన్ ఆయన కాళ్లపై పడి కృతజ్ఞత చాటుకునే సన్నివేశంతో ట్రైలర్ మొదలవుతుంది.
అయితే, ఓ పత్రికలో వచ్చిన వార్త, ఆ తర్వాత వచ్చే ఒక ఫోన్ కాల్ వీరిద్దరి మధ్య సంబంధాలను పూర్తిగా మార్చేస్తుంది. గురుశిష్యుల మధ్య అహంకారాలు తలెత్తుతాయి. తన గురువు అయ్యను పక్కనపెట్టి, మహాదేవన్ సినిమాను తన చేతుల్లోకి తీసుకుంటాడు. తాను సూచించిన క్లైమాక్స్‌తోనే సినిమా విడుదలవుతుందని తేల్చి చెబుతాడు. ఈ సూపర్‌స్టార్, దర్శకుడి మధ్య ఆధిపత్య పోరులో కథానాయిక (భాగ్యశ్రీ బోర్సే) నలిగిపోతుంది. ఒకవైపు దర్శకుడు చెప్పినట్టు నటిస్తానని ఆమె అయ్యకు మాట ఇస్తుంది, మరోవైపు సహనటుడు మహాదేవన్‌తో ప్రేమలో పడుతున్నట్టు కనిపిస్తుంది. ఈ ఉత్కంఠభరిత డ్రామాలో ఏం జరిగిందనేదే 'కాంత' కథ.
వాస్తవానికి ఈ చిత్రాన్ని సెప్టెంబర్ 12న విడుదల చేయాలని భావించినా, కొన్ని కారణాల వల్ల వాయిదా వేశారు. ఇప్పుడు ఈ




నెల 14న సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. 1950ల నాటి మద్రాస్ నేపథ్యంలో సాగే ఈ పీరియడ్ డ్రామా, ఆ కాలంలోని సంప్రదాయాలు, ఆధునికత మధ్య సంఘర్షణను కళ్లకు కట్టినట్టు చూపిస్తుందని చిత్రబృందం చెబుతోంది. స్పిరిట్ మీడియా, దుల్కర్ సల్మాన్ సొంత నిర్మాణ సంస్థ వేఫేరర్ ఫిల్మ్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి డాని సాంచెజ్ లోపాజ్ సినిమాటోగ్రఫీ అందించగా, జాను చంతర్ సంగీతం అందించారు.


# కేజీఎఫ్ నటుడు హరీశ్ రాయ్ కన్నుమూత



కన్నడ చిత్ర పరిశ్రమలో విషాదం నెలకొంది. 'కేజీఎఫ్' చిత్రంతో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన ప్రముఖ నటుడు హరీశ్ రాయ్ కన్నుమూశారు. గత కొంతకాలంగా థైరాయిడ్ క్యాన్సర్‌తో పోరాడుతున్న ఆయన, చికిత్స పొందుతూ ఈరోజు తుదిశ్వాస విడిచారు. ఆయన మరణవార్తతో కన్నడ సినీ పరిశ్రమ శోకసంద్రంలో మునిగిపోయింది.హరీశ్ రాయ్ అనేక కన్నడ చిత్రాల్లో విలక్షణమైన పాత్రలతో మెప్పించారు. ముఖ్యంగా 1995లో వచ్చిన 'ఓం' సినిమాలో డాన్ రాయ్ పాత్ర, ఇటీవలే విడుదలైన 'కేజీఎఫ్' సిరీస్‌లో ఖాసిం చాచా పాత్ర ఆయనకు ఎనలేని కీర్తిని తెచ్చిపెట్టాయి. ముఖ్యంగా ఖాసిం చాచా పాత్రతో ఆయన తెలుగు ప్రేక్షకులకు కూడా సుపరిచితులయ్యారు.గత మూడేళ్లుగా ఆయన క్యాన్సర్‌తో తీవ్ర పోరాటం చేశారు. తన అనారోగ్యం గురించి గతంలో ఓ ఇంటర్వ్యూలో వెల్లడిస్తూ భావోద్వేగానికి గురయ్యారు. 'కేజీఎఫ్' సినిమాలో తాను గడ్డంతో కనిపించడానికి వెనుక ఉన్న కారణాన్ని వివరిస్తూ, "క్యాన్సర్ వల్ల నా గొంతు వద్ద వాపు వచ్చింది. ఆ వాపును కప్పిపుచ్చుకోవడానికే గడ్డం పెంచాను. విధిని ఎవరూ తప్పించుకోలేరు కదా" అని ఆయన చెప్పిన మాటలు అందరినీ కదిలించాయి.ఆయన అనారోగ్యంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న సమయంలో పలువురు కన్నడ నటీనటులు ముందుకు వచ్చి సాయం అందించారు. అయినప్పటికీ, క్యాన్సర్‌తో పోరాటంలో ఆయన ఓడిపోవడంతో ఆయన కుటుంబ సభ్యులు, అభిమానులు తీవ్ర దుఃఖంలో మునిగిపోయారు. ఆయన మృతికి పలువురు సినీ ప్రముఖులు సంతాపం తెలియజేస్తున్నారు.

# చందమామలా ఆకట్టుకుంటున్న చాందిని!

చేసేది తక్కువ సినిమాలే అయినా.. అటు అతిథి పాత్రలలో కాసేపు కనిపించినప్పటికీ తన అద్భుతమైన నటనతో అందరి దృష్టిని ఆకట్టుకుంటూ భారీ పాపులారిటీ సొంతం చేసుకుంది చాందిని చౌదరి. నటసింహా నందమూరి బాలకృష్ణ నటించిన డాకు మహారాజ్ సినిమాలో శివాని పాత్రతో అందరినీ ఆకట్టుకుంది. ఇందులో చేసింది గెస్ట్ పాత్ర అయినా తన పాత్రతో అందరి దృష్టిని ఆకట్టుకుంది ఈ ముద్దుగుమ్మ. ఇక ఇప్పుడు సంతాన ప్రాప్తిరస్తు అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. నవంబర్ 14వ తేదీన థియేటర్లలో విడుదల కాబోతున్న నేపథ్యంలో సినిమాపై అంచనాలు పెంచడానికి ఇటు సోషల్ మీడియాలో ప్రమోషనల్ కార్యక్రమాలు చేపట్టింది ఈ ముద్దుగుమ్మ. అందులో భాగంగానే తాజాగా సోషల్ మీడియాలో యాక్టివ్ గా మారిన చాందిని.. సాంప్రదాయమైన చుడీదార్ లో కనిపించి అందరి మనసులు దోచుకుంది. సాంప్రదాయంగా గ్రీన్ కలర్ చుడీదార్ ధరించి.. జుట్టును కాస్త స్టైల్ చేసి వదిలేసిన ఈమె.. చెవులకు పెద్ద చెవి పోగులు పెట్టుకొని.. తన అందాన్ని మరింత మార్చుకుంది. ఇక మెడను బోసిగా ఉంచిన ఈమె అలా సింపుల్ లుక్ తో అందరి హృదయాలను ఆకట్టుకుంది అని చెప్పవచ్చు. తాజాగా చాందిని చౌదరి షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. చాందిని చౌదరి తాజాగా నటిస్తున్న సంతాన ప్రాప్తిరస్తు సినిమా విషయానికి వస్తే.. విక్రాంత్, చాందిని జంటగా నటిస్తున్న ఈ సినిమాను మధుర ఎంటర్టైన్మెంట్, నిర్వి ఆర్ట్స్ బ్యానర్స్ పై మధుర శ్రీధర్ రెడ్డి , నిర్వి హరి ప్రసాద్ రెడ్డి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఇటీవలే ఈ సినిమా మొదటి పాట ' తెలుసా నీకోసమే' లిరికల్ సాంగ్ ను ప్రొడ్యూసర్ సురేష్ బాబు గెస్ట్ గా వచ్చి రిలీజ్ చేశారు. డైరెక్టర్ అజరు అరసాడ ఈ పాటను చాలా అద్భుతంగా కంపోజ్ చేయగా.. శ్రీమణి లిరిక్స్ అందించారు. తన అద్భుతమైన గాత్రంతో పాట పాడి శ్రోతలను అలరించారు.



# బచ్చన్ పాపకు నవంబర్ పరీక్షలు



మాస్ మహారాజా నటించిన మిస్టర్ బచ్చన్ మూవీతో తన గ్లామరస్ స్క్రీన్ ప్రెజెన్స్ తో అందరి మనసుల్నీ ఎట్రాక్ట్ చేసిన భామ భాగ్యశ్రీ బోర్సే. నటిగా మిస్టర్ బచ్చన్ తో అరంగేట్రం చేసిన భాగ్యశ్రీ, రెండో సినిమాగా విజయ్ దేవరకొండతో కలిసి కింగ్‌డమ్ చేసింది. ఈ రెండు సినిమాలూ సక్సెస్ అవకపోయినా భాగ్యశ్రీకి టాలీవుడ్ లో అవకాశాల పరంగా కొరత లేదు. తన అందం, అభినయం కారణంగా భాగ్యశ్రీ కి వరుస ఆఫర్లు వచ్చాయి. అందులో భాగంగానే తన వద్దకు వచ్చిన ఆఫర్లను అందుకున్న భాగ్యశ్రీ ఇప్పుడు నవంబర్ లో చాలా పెద్ద పరీక్షనే ఎదుర్కోబోతుంది. అమ్మడు నటించిన సినిమాలు రెండు వారాలా గ్యాప్ లో వరుసగా రిలీజ్ కాబోతున్నాయి. దుల్కర్ సల్మాన్ హీరోగా నటించిన కాంత సినిమాలో భాగ్యశ్రీ హీరోయిన్ గా నటించిన సంగతి తెలిసిందే.ే నవంబర్ 14న కాంత రిలీజ్ కాంత సినిమా నవంబర్ 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. తెలుగు, మలయాళ భాషల్లో దుల్కర్ కు మంచి క్రేజ్ ఉండటంతో ఈ పీరియాడికల్ డ్రామాపై విపరీతమైన బజ్ నెలకొంది. కాంత మూవీలో భాగ్యశ్రీ నటిగా కనిపించనుండగా, ఈ క్యారెక్టర్ తో ఆడియన్స్ ను ఆకట్టుకుని మంచి రిజల్ట్ అందుకోవాలని చూస్తోంది భాగ్యశ్రీ. అదే జరిగితే కాంత సినిమా భాగ్యశ్రీ ఖాతాలో తొలి హిట్ గా నిలుస్తుంది. కాంత రిలీజైన తర్వాత నవంబర్ లోనే భాగ్యశ్రీ నుంచి మరో సినిమా రానుంది. అదే ఆంధ్రా కింగ్ తాలూకా. ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని హీరోగా తెరకెక్కిన ఈ సినిమా ఓ హీరో అభిమాని జీవితం ఆధారంగా రూపొందింది. ఈ సినిమాలో భాగ్యశ్రీ ఓ ఎనర్జిటిక్ రోల్ లో కనిపించనుంది. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద క్లిక్ అయితే అటు మాస్, ఇటు క్లాస్ ఆడియన్స్ కు అమ్మడు కనెక్ట్ అవుతుంది. పైగా ఇప్పటికే ఈ సినిమా నుంచి వచ్చిన గ్లింప్స్, టీజర్, సాంగ్స్ కు ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ రావడంతో ఆంధ్రా కింగ్ తాలూకాపై మంచి అంచనాలున్నాయి. ఈ రెండు సినిమాలతో మంచి ఫలితాల్ని అందుకుని తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవాలని చూస్తోంది భాగ్యశ్రీ. వీటిలో ఏ ఒక్క సినిమా హిట్టైనా భాగ్యశ్రీ కెరీర్ కు బూస్టప్ దక్కినట్టే. మరి నవంబర్ నెల అమ్మడికి ఏ మేర కలిసొస్తుందో చూడాలి.

# రష్మిక మందన్న 'ది గర్ల్‌ఫ్రెండ్' చిత్రానికి సెన్సార్ పూర్తి




నేషనల్ క్రష్ రష్మిక మందన్న ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'ది గర్ల్‌ఫ్రెండ్' విడుదలకు సిద్ధమైంది. రాహుల్ రవీంద్రన్ దర్శకత్వం వహించిన ఈ రొమాంటిక్ డ్రామా సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ నుంచి %U/A% సర్టిఫికెట్ పొందింది. ఈ విషయాన్ని గీతా ఆర్ట్స్ సంస్థ గురువారం అధికారికంగా ప్రకటించింది. సినిమా రేపు ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.
ఈ సందర్భంగా గీతా ఆర్ట్స్ సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ.. "'ది గర్ల్‌ఫ్రెండ్'కు %U/A% సర్టిఫికెట్ వచ్చింది. తీవ్రమైన డ్రామా, అందరికీ కనెక్ట్ అయ్యే భావోద్వేగాలు, అద్భుతమైన నటనను రేపు వెండితెరపై చూడండి" అని పేర్కొంది. ఈ చిత్రంలో రష్మికకు జోడీగా దీక్షిత్ శెట్టి నటించారు.
ఇటీవల విడుదలైన ఈ సినిమా ట్రైలర్‌కు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వచ్చింది. తన బాయ్‌ఫ్రెండ్ విక్రమ్ (దీక్షిత్ శెట్టి)తో కొంతకాలం బ్రేక్ తీసుకుందామని భూమి (రష్మిక) చెప్పే సంభాషణతో ట్రైలర్ మొదలవుతుంది. విక్రమ్ పాత్రలో అహంకారం, హింసా ప్రవృత్తి, స్వార్థం, అనుమానం వంటి లక్షణాలు కనిపిస్తాయి. అతనితో టాక్సిక్ రిలేషన్‌షిప్‌లో చిక్కుకుని, బయటకు రాలేక సతమతమయ్యే అమ్మాయిగా రష్మిక పాత్రను పరిచయం చేశారు. ఈ బంధంపై అనుమానాలు వ్యక్తం చేసే స్నేహితురాలి పాత్రలో అను ఇమ్మాన్యుయేల్ కనిపించారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613